తెలుగు దినపత్రిక
https://aksharagalam.com
# అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం
పేజీలు : 08 వెల: 03 సంపుటి: 03 సంచిక 73
శనివారం 02 ఆగస్టు 2025
ఎడిటర్: దయాకర్ రెడ్డి

## జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డుల ప్రకటన



ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కి అవార్డు
ఉత్తమ నటులుగా షారుక్ ఖాన్, విక్రాంత్ మస్సే
ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ
ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి
బలగం పాటకు ఉత్తమ గేయరచయిత అవార్డు




- వివరాలు 6లో

## చేనేత మరమగ్గాలకు ఉచిత విద్యుత్

**ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు ఆమోదం**



కడప,ఆగస్ట్1(అక్షరగళం):చేనేతలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. శుక్రవారం ఆగస్టు1 నుంచే ఉచిత విద్యుత్ అమలుకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆదేశం ఇచ్చారు. మగ్గాలకు 200 యూనిట్లు-, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు ప్రకటించారు. నేతన్నల ఉచిత విద్యుత్‌కు రూ.125 కోట్ల వ్యయాన్ని ఏపీ ప్రభుత్వం ఖర్చు చేయనుంది. అయితే, 50 వేల మగ్గాలు, 15వేల మర మగ్గాలు కలిగిన కుటుం బాలకు ఉచిత విద్యుత్ ద్వారా లబ్ధి చేకూరనుంది. చేనేత లకు ఇచ్చిన ఎన్నికల హామీని సీఎం చంద్రబాబు దృష్టికిమంత్రి సవిత తీసుకెళ్లారు. జాతీయ చేనేత దినోత్సవానికి వారం ముందుగానే ఉచిత విద్యుత్ పథకం అమలుకు సీఎం చంద్రబాబు

-మిగతా 2లో

## రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

**రాహుల్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు**

న్యూఢిల్లీ,ఆగస్ట్1(అక్షరగళం):రాహుల్ భారత్ వ్యతిరేక భాషను ఉపయోగించి ఎన్నికల సంస్థను కించపరిచారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. దేశ ఆర్థిక స్థితిని 'డెడ్ ఎకానమీ'గా అభివర్ణించడాన్ని ప్రతిపక్ష సభ్యులే వ్యతిరేకిస్తున్నారన్నారు. ఆయన ఎవరి మెప్పు కోసం ఇలాంటి విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారో

-మిగతా 2లో



# సిఎం రేవంత్‌కు కాళేశ్వరం నివేదిక

## అందచేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, ఆగస్ట్1(అక్షరగళం): తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి కాళేశ్వ రం కమిషన్ నివేదిక అందింది. శుక్రవారం దీనిని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వయంగా అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. సంబంధిత నివేదికను గురువారం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు ఆయన అందజేశారు. శుక్రవారం ఆ నివేదిక సీఎంకు చేరింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌తో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై వీరంతా చర్చించారు. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో అన్ని రకాల వైఫల్యాలు జరిగాయని, దీనికి కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పలువురు కారణమని నివేదికలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసినట్లు- తెలిసింది. వ్యవస్థలు కాకుండా వ్యక్తుల ఇష్టాల ప్రకారం పనులు జరిగాయని, ఉన్నత స్థాయిలో వచ్చిన ఒత్తిడులకు లొంగి నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకొన్నారని, ఆర్థిక అవకతవకలు జరిగాయని... ఇలా పలు అంశాలను కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ పేర్కొన్నట్లు- సమాచారం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి డీపీఆర్ తయారీ మొదలుకొని మేడిగడ్డ బ్యారేజీ కుంగడం... అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీల వరకు ఎప్పుడు ఏం జరిగింది... రికార్డుల ఆధారంగా ఎక్కడ ఎవరు బాధ్యులన్నది వివరంగా నివేదికలో తెలియజేసినట్లు- విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది.



## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

- 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ
- నామినేషన్ల దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ
- సెప్టెంబర్ 9న ఎన్నిక...అదేరోజు ఫలితం ప్రకటన

న్యూఢిల్లీ,ఆగస్ట్1(అక్షరగళం): జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ ప్రక్రియ అనివార్యమైంది. పార్లమెంటు-వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్ల దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహ రించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా

-మిగతా 2లో

## గొర్రెల పథకం స్కామ్..

# ₹1000 కోట్ల పైనే..!

## దర్యాప్తులో గుర్తించిన ఇడి అధికారులు



హైదరాబాద్,ఆగస్ట్1(అక్షరగళం): తెలంగాణలో సంచలనం సృష్టించిన గొర్రెల పంపిణీ పథకంలో రూ.వెయ్యి కోట్లకుపైనే అక్రమాలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించింది. గొర్రెల పెంపకం, అభివృద్ధి పథకం అమలులో భారీ అవకతవ కలు జరిగాయని ఆరోపిస్తూ అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన రెండు ఎఫ్ఐఆర్‌ల ఆధా రంగా ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. ఈ మేరకు అవినీతిపై దృష్టి సారించారు. డబ్బు భారీగా చేతులు మారిన కారణంగా ఇడిరంగం లోకి దిగింది. గత ప్రభుత్వంలోని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఓఎస్డీగా ఉన్న జి.కల్యాణ్ కుమార్, ఇతర లబ్ధిదా రులు, మధ్యవర్తుల నివాసాల్లో సోదాలు నిర్వ హించారు. ఈ సోదాల్లో అనేక ఆధారాలు సేకరించినట్లు- ఈడీ అధికారులు ప్రకటిం చారు. వివిధ ప్రభుత్వ అధికారులకు ముడుపుల రూపంలో అక్రమ చెల్లింపులు జరిగినట్లు- సూచించే పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. 200కుపైగా బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన

-మిగతా 2లో

## సిఎం రేవంత్‌పై కేసు కొట్టివేత

హైదరాబాద్,ఆగస్ట్1(అక్షరగళం):ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. భాజపా ఫిర్యాదుతో రేవంత్‌రెడ్డిపై నమోదైన కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. గతేడాది మే 4న కొత్తగూడెంలో జరిగిన సభలో సీఎం ప్రసంగం వల్ల భాజపా పరువుకు భంగం కలిగిందని ఆ పార్టీ నేత కాసం వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. భాజపా రిజర్వేషన్లు రద్దు చేస్తుందని అన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల కోర్టు విచారిస్తున్న ఈ కేసును కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ జరిపిన హైకోర్టు ఇవాళ ఆదేశాలు జారీ చేసింది.

## కెటిఆర్, జగదీశ్ రెడ్డిలపై కేసు కొట్టివేత

హైదరాబాద్,ఆగస్ట్1(అక్షరగళం): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఇరువురిపై మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును న్యాయస్థానం కొట్టేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనపై సామాజిక మాధ్యమాల్లో తప్పడు ప్రచారం చేశారని తీన్మార్ మల్లన్న ఫిర్యాదు మేరకు కేటీ-ఆర్, జగదీష్ రెడ్డిపై కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే తమపై నమోదైన కేసును కొట్టేయాలని కేటీఆర్, జగదీష్ రెడ్డిహైకోర్టును ఆశ్రయించారు. గత కొన్ని నెలలుగా న్యాయస్థానంలో వాదనలు వినిపించారు ఇరువైపు న్యాయవాదులు. ఇరువైపులా వాదనలు ముగియడంతో గత నెల 11న తీర్పు రిజర్వ్ చేసింది హైకోర్టు. ఫేక్ వీడియోలపై ఎలాంటి ఆధారాలు లేవని తీన్మార్ మల్లన్న దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ మేరకు ఇవా(శుక్రవారం) కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కేటీఆర్, జగదీష్ రెడ్డికి భారీ ఉపశమనం లభించింది.

## హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు

**రూ.3,800 కోట్లతో హంద్రీవా పనులు చేపట్టాం**

- త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు
- 2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పూర్తి
- దేశంలో అత్యధికంగా పెన్షన్లు ఇస్తున్నది మన రాష్ట్రమే
- గూడెం చెరువులో పెన్షన్లు అందచేసిన సిఎం చంద్రబాబు



కడప,ఆగస్ట్1(అక్షరగళం): హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టా మని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులు నిర్మించబడ్డాయని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలోని గూడెం చెరువులో చేనేత కార్మికురాలు అలివేలమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు సీఎం పింఛను అందజేశారు. కుటుంబసభ్యులతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక వరకు సీఎం ఆటోలో

-మిగతా 2లో

## సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

**బనకచర్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా..**



- ఇదేమీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదని గుర్తుంచుకో
- నదీజలాల కేటాయింపులు తెలిసి మాట్లాడాలి
- కాళేశ్వరంను అడ్డుకోవడానికి చంద్రబాబు లేఖలు రాసారు
- లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు

హైదరాబాద్,ఆగస్ట్1(అక్షరగళం): సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గురువారం నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. కనబడు తలేదా అంటున్నాడు. అధికారం ఉంది కదా.. మందబలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతదనుకుంటే పొరపాటని అన్నారు. మిగులు జలాలు సముంద్రంలో కలుస్తున్నాయి అంటున్నారు కదా.. ఒక వేళ నీళ్లు ఉన్నదే

-మిగతా 2లో

తెలుగు దినపత్రిక https://aksharagalam.com అక్షరగళం ప్రతి అక్షరం ప్రజల కోసం

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

-మొదటి పేజీ తరువాయి

ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

-మొదటి పేజీ తరువాయి

నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమిషన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పంపింది. గోదావరి రివర్ మేనేజమెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిరస్కరించింది. నీళ్లు ఉన్నది నిజమైతే నాలుగు కేంద్ర సంస్థలు బనచర్లకు ఎందుకు తిరస్కరించాయో లోకేశ్ సమాధానం చెప్పాలి. గోదావరిలో తెలంగాణ వాటా ఎంత..? ఏపీ వాటా ఎంతో సమాధానం చెప్పాలని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు పొక్క కొట్టి తీసుకుపోతున్నామా..? పొక్క కొట్టేందుకు ఇది ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టా..? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టా..? ఇది ఏమైనా ఉమ్మడి ఆంధ్రప్రదేశా..? కాళేశ్వరం ఒక లిఫ్ట్ ఇరిగేష్ ప్రాజెక్టు.. దీనికి పొక్క కొట్టుడు, చిల్లు కొట్టు-డు ఉండదు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఈనాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకోవడం వల్ల మీరు ఆడిందే ఆట పాడిందే పాట.. పోతిరెడ్డి పాడుకు పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయారు.. ఈనాటి కాంగ్రెస్ నాయకుల మౌనం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. కానీ ఇక్కడున్నది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంగా ఉంది. ఇష్టమొచ్చినట్టు- పొక్క కొడుతాం అంటే చూసుకుంటూ ఊరుకోం అని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు. నారా లోకేశ్ అన్ని అబద్దాలు మాట్లాడుతున్నాడు.కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి లేదని మాట్లాడుతున్నాడు. ఒకటి కాదు రెండు కాదు 11 అనుమతులు ఉన్నాయి. అన్ని రకాల అనుమతులు సాధించి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వం. మీకు అనుమానం ఉంటే ఈ అనుమతుల లేఖలు పంపిస్తాను వెరిఫై చేసుకోండి అని హరీశ్‌రావు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఎప్పుడైనా అడ్డుకున్నామా..? టీడీపీ అడ్డుకొలేదు. తెలుగు ప్రజలంతా ఒక్కటే అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు. మీకు తెల్వకపోతే మీ నాన్నను అడగండి.. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకున్నామా..? లేకపోతే ఎన్నిసార్లు అడ్డుకున్నాం అని మీ నాన్నను అడగండి. అన్ని అనుమతులు వచ్చిన తర్వాత 2018లో రద్దు చేయండి, పనులు నిలిపివేయండి అని కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ బాబు ఏడు లేఖలు రాశారు. నిన్ననేమో మేం కాళేశ్వరం వ్యతిరేకించామా..? అని లోకేశ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'బనకచర్ల కట్టి తీరుతాం అని లోకేష్ మాట్లాడుతున్నారు.. కేంద్రం బలం, రేవంత్ రెడ్డి బలం చూసుకొని లోకేష్ మాట్లాడుతున్నారు.. లోకేష్ అలా మాట్లాడినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించ లేదు.. సీఎం, మంత్రులు ఎవరూ కూడా ఖండించలేదు..ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం నోరు మూసుకొని ఉంది.. మేము కడితే ఎవరు ఆపుతారో చూస్తాం అని లోకేష్ అంటుంటే ..బనకచర్ల కట్టట్లేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు.. బనకచర్లపై లోకేష్ బరితెగింపు మాటలు మాట్లాడుతు న్నారు...సాగునీటి ప్రాజెక్టుల పై లోకేష్ అవగాహన లేకుండా మాట్లాడు తున్నారని మండి పడ్డారు. కృష్ణా నీళ్లను తరలించి నట్టుగా గోదావరి నీళ్లను తరలించుకు పోవాలని చూస్తున్నారు.. బనకచర్ల ప్రాజెక్టు ఎలా అడ్డుకోవాలో మాకు తెలుసు.. మా హక్కులకోసం మేము మాట్లాడుతున్నాం.. మాకు హక్కులకు ఇబ్బంది కలగకుండా చేసుకుంటే మేము మాట్లాడము.. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడు తున్నాం అని మాట్లాడుతున్నారు.. తెలంగాణ ప్రజలకు కడుపు లేదా.. మా నీళ్లు మాకు రావొద్దా.. బతుకు దెరువు కోసం అడిగితే ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడమా.. బాబ్లీ గురించి కొట్లాడిన మీ నాన్న కూడా ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి నట్టేనా.. అవసరం అయితే బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టు కు వెళుతుంది.. బనకచర్ల ప్రాజెక్టు ఆపే వరకు పోరాడతాము.. మీరు కట్టి తీరుతాం అంటే మేము అడ్డుకొని తీరుతాం.. తెలంగాణ ను అడ్డుకుంటే ఎలా తెచ్చుకున్నామో తెలుసు కదా.. కేంద్రం నీ చేతిలో ఉంది కాబట్టి సీడబ్ల్యూసీ ని ఒప్పిస్తాం అంటున్నావు.. లీగల్ గా కొట్లాడి బనకచర్ల ఆపుతామని హరీష్ రావు స్పష్టం చేశారు. అసలు నారా లోకేశ్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఎందుకు నోరు మెదపడం లేదని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు.లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరుతాం అనుమతులు తెచ్చి తీరుతాం అని మాట్లాడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎవరూ మాట్లాడరు ఖండించరు. దీన్ని బట్టి కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని అర్థమవుతుంది. చంద్రబాబు బుల్డోజింగ్ విధానా లకు కాంగ్రెస్ బీజేపీ వంత పాడుతున్నాయి. మీరు సహకరించడం వల్లే లోకే శ్ ధైర్యంగా మాట్లాడుతున్నారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ తన పదవిని కాపాడుకోవడం కోసం.. బీజేపీ తమ పీఠాన్ని ఢిల్లీలో కాపాడుకునేందుకు టీడీపీకి సహకరిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# చేనేత మరమగ్గాలకు ఉచిత విద్యుత్

-మొదటి పేజీ తరువాయి

నిర్ణయం తీసుకున్నారు. చేనేతలకు ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చడంపై సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. కడప జిల్లాలోని జమ్మలమడుగులో శుక్రవారం సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా చేనేతల ఉచిత విద్యుత్ అమలుపై సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు, వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన రాజధాని రైతు కూలీ పెన్షన్లను కూటమి ప్రభుత్వం తిరిగి మంజూరు చేసింది. ఈ సందర్భంగా కృష్ణయ పాలెం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు రాజధాని రైతులు పాలాభిషేకం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజధాని రైతు కూలీ పెన్షన్లను నిలిపివేసింది. రాజధాని ప్రాంత రైతు కూలీలకు పెన్షన్లు మంజూరైన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేశారు కూలీలు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను యథావిధిగా కొనసాగిస్తామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు చంద్రబాబు కట్టుబడి పెన్షన్లను మంజూరు చేయటం పట్ల రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

# గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

## ఈ పర్యటన ఐకమత్యాన్ని చాటిందన్న ప్రధాని







న్యూఢిల్లీ,ఆగస్ట్1(అక్షరగళం): జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఇటీవల గుజరాత్‌లో టూర్ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా.. సబర్మతి రివర్‌ఫ్రంట్ తో పాటు- స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ సందర్శించారు. అక్కడ దిగిన ఫోటోలను తన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ ఫోటోలపై ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. సబర్మతి, స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వద్ద జమ్మూకశ్మీర్ సీఎం టూర్ చేయడం సంతోషకరమని ప్రధాని అన్నారు. అబ్దుల్లా పర్యటన ఐకమత్యాన్ని చాటుతుందన్నారు. భారతీయులు ఇతర ప్రాంతాల్లో టూర్ చేసేందుకు ఈ ఘటన ఇన్స్‌పిరేషన్‌గా నిలుస్తుందన్నారు. జమ్మూకశ్మీర్‌కు పర్యాటకం కీలకమైంది. ఇటీవల పెహల్గామ్ దాడితో ఆ రాష్ట్ర ఆదాయం తగ్గింది. ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఉద్దేశంతో సీఎం అబ్దుల్లా.. పర్యాటకుల్ని ఆకర్షించేందుకు గుజరాత్ టూర్ చేపట్టారు. ప్రధాని మోదీ తన ఫోటోలపై రియాక్ట్ కావడంతో.. సీఎం ఒమర్ అబ్దుల్లా దానికి కౌంటర్ పోస్టు చేశారు. ట్రావెల్ చేయడం వల్ల మన హద్దులు, మనసులు విస్తరిస్తాయి ప్రధాని గారు అంటూ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో టూరిజం కీలకమైందని, లక్షల మందికి ఆదాయం అదే అన్నారు. అందుకే మా రాష్ట్రానికి వచ్చేలా భారతీయ పర్యాటకుల్ని ఆకట్టు-కునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఓ టూరిజం ఈవెంట్‌లో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం అబ్దుల్లా .. సబర్మతి రివర్ ఫ్రంట్ వద్ద మార్నింగ్ రన్ చేశారు. చాలా అందమైన ప్రదేశంలో వాకింగ్ చేసినట్లు- అబ్దుల్లా పేర్కొన్నారు. అటల్ ఫూట్ బ్రిడ్జ్ మీద కూడా రన్ చేసినట్లు- ఆయన చెప్పారు. తన పర్యటన సందర్భంగా గుజరాతీ టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ పరిశ్రమ వాటాదారులతో ఆయన చర్చించారు. వారిలో విశ్వాసాన్ని నింపే ప్రయత్నం చేశారు.

# మహిళా ఎమ్మెల్యేను అవమానించిన వ్యక్తికి పరామర్శలా

**తప్పు చేస్తే ఖండించకుండా...వెనకేసుకొస్తారా**

**జగన్ అండ్ కో రాష్ట్రానికి అవసరమా**

**జమ్మలమడుగు పర్యటనలో చంద్రబాబు**



కడప,ఆగస్ట్1(ఆర్ఎన్ఎ): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ట్రాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు.కడప జిల్లా జమ్మలమడుగులో సీఎం చంద్రబాబు శుక్రవారం పర్యటించారు. గూడెంచెరువులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై అసభ్యంగా మాట్లాడిన వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాటలని జగన్ సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రసన్నని జగన్ పరామర్శించడం ఏంటనీ ధ్వజమెత్తారు. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలని హితవు పలికారు. నల్లపురెడ్డిని మందలించాల్సింది పోయి.. జగన్ ప్రోత్సహిస్తు న్నారని దుయ్యబట్టారు. మహిళలపై ఇంకా విరుచుకుపడాలనే ధోరణిలోనే జగన్ వైఖరి ఉందని మండిపడ్డారు. నాయకుడే రెచ్చగొడితే కిందిస్థాయి నేతలు ఇష్టానుసారం మాట్లాడరా? అని చంద్రబాబు నిలదీశారు. జగన్ అండ్ కో లాంటి వ్యక్తులు రాజకీయాలకు అవసరమా? అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తోక కట్ చేస్తానని హెచ్చరించారు. ఇటీవల బంగారుపాళ్యంలో జగన్ పర్యటన దృశ్యాలను.. నెల్లూరులో ఆయన పర్యటనకు వచ్చినట్లుగా చూపించారని విమర్శించారు. వితండవాదం చేయడంలో వైసీపీ నేతలు ఎప్పుడూ ముందుంటారని ఆరోపించారు. ప్రతి చోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నా యని.. తస్మాత్ జాగ్రత్త అంటూ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. గూడెంచెరువు గ్రామం నుంచి ప్రజావేదిక వద్దకు ఆటోలో వెళ్లారు సీఎం చంద్రబాబు. ఈ క్రమంలో ఆటో కార్మికుడికి బాడుగ ఇవ్వగా.. చంద్రబాబుకు ఆటోవాలా పాదాభివందనం చేశారు. అనంతరం గూడెంచెరువులో సీఎం చంద్రబాబు పేదల సేవలో ప్రజావేదిక బహిరంగసభలో ప్రసంగించారు. ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పన చేసినట్లు- సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. రూ.3,800 కోట్లతో హంద్రీనీవా పనులు చేపట్టామని చెప్పుకొచ్చారు. త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తిచేసి చెరువులన్నీ నింపుతామని స్పష్టం చేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరవు అనేదే ఉండదని వివరించారు. రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. త్వరలోనే కడప స్టీల్‌ఎ÷-లాంట్ నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. 2028 డిసెంబర్ నాటికి స్టీల్‌ఎ-లాంట్ తొలిదశ పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. రేపు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. ఏపీ ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు ఇవ్వబోతున్నాయని స్పష్టం చేశారు. మొత్తంగా రైతులకు రూ.20 వేలు ఇవ్వబోతున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ సమావేశానికి కడప జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సవిత, టీడీపీ ఎమ్మెల్యేలు, 4 బంగారు కుటుంబాల మార్గదర్శకులు, చేనేతలు, ప్రజలు హాజరయ్యారు.

# హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు

-మొదటి పేజీ తరువాయి




వెళ్లారు. అక్కడ నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. రూ.3,800 కోట్లతో హంద్రీవా పనులు చేపట్టామని, త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తి చేసి చెరువులన్నీ నింపుతాం అని తెలియజేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరువు అనేదే ఉండదని, రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉపాధి కోసం యువత వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం రాకూడదని, త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు జరుగుతాయని హామీ ఇచ్చారు. 2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి చేస్తామని, రేపు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని అన్నారు. ఎపి రూ. 14 వేలు, కేంద్రం రూ. 6 వేలు మొత్తంగా రైతులకు రూ. 20 వేలు ఇవ్వబోతున్నాం అని చంద్రబాబు పేర్కొన్నారు. దేశంలోనే ఎక్కువ పింఛను ఇచ్చే రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు అన్నారు. అర్హులైన వితంతువులకు సాయం చేస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో మన తర్వాత తెలంగాణ, కేరళ ఉన్నాయన్నారు. పేదలకు సాయం చేస్తే కలిగే తృప్తి మరిదేంట్లోనూ రాదని చెప్పారు. ఈ సందర్భంగా జగన్, వైకాపా నేతల తీరుపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య జరిగితే మాపై విషం చిమ్మారు. అనేక మాటలు మారుస్తూ నాపై అభాండాలు వేసి అసత్యాలు రాశారు. మహిళా ఎమ్మెల్యేపైనా దూషణలకు దిగుతున్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గురించి ఇష్టానుసారంగా నోరుపారేసుకున్న వ్యక్తిని మందలించాల్సింది పోయి ఇంకా రెచ్చగొట్టేలా వ్యవహరించిన వ్యక్తి జగన్. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలి. నాయకుడే రెచ్చగొడితే ఇక కిందిస్థాయి నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడతారు. ప్రతిచోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నాయి.. జాగ్రత్తగా ఉండాలి. మభ్యపెట్టి, మోసం చేసి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు తప్పవు. సాక్షి పత్రికలో వచ్చిందని నమ్మితే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లేనని అన్నారు. కడప స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభమయ్యాయి. 2028 డిసెంబర్ నాటికి తొలి దశ పనులను పూర్తిచేయాలని స్పష్టంగా ఆదేశాలిచ్చా. స్టీల్‌ప్లాంట్‌తో జమ్మలమడుగు ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. మంచి కార్యక్రమాన్ని చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ.. నిలబెట్టడమే కష్టం. వైకాపా హయాంలో ఐదేళ్ల పాటు- విధ్వంసం చేశారు.. కేంద్ర పథకాలను నిలిపివేశారు. తల్లికి వందనం హామీని నిలబెట్టుకున్నాం.. ఏడుగురు పిల్లలున్నా ఇచ్చాం. అమెరికాకు గ్రాండ్ క్యానియన్‌లా మనకు గండికోట ఉంది. దాన్ని ఆకర్షణీయ ప్రాంతంగా తయారు చేస్తాం. అక్కడ రూ.85కోట్లతో పనులు ప్రారంభిస్తాం. శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు- చేస్తాం. గతంలో గండికోట ప్రాజెక్టును ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తిచేశా. హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టాం. 2024 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి ఏడు సీట్లు గెలిచాం. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి పది సీట్లు- గెలిపించేందుకు ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు అన్నారు. మంత్రి సవిత, ఎ÷-మెల్యేలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

-మొదటి పేజీ తరువాయి

తెలియదని అన్నారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని.. దాన్ని రుజువు చేసేందుకు తమ వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షం లోని నాయకులే రాహుల్ ఉపయోగించిన భాషను వ్యతిరేకిస్తున్నారు. దేశ ఆర్థిక స్థితిని డెడ్ ఎకానమీగా మీరెలా చెప్పగలరని ప్రశ్ని స్తున్నారు. రాహుల్ చిన్న పిల్లాడు కాదని, ప్రతిపక్షనాయకుడి హోదాకు తగ్గట్టుగా వ్యవ హరించాలని రిజిజు సూచించారు. అధి కారులను బెదిరించడం, దేశానికి వ్యతిరేకం గా మాట్లాడటం సరికాదన్నారు. ఉద్దేశపూ ర్వకంగా పార్లమెంటు కార్యకలాపాలను అడు కోవడం వల్ల అంతిమంగా ఓడిపోయేది ప్రతి పక్ష ఎంపీలే అని రిజిజు వ్యాఖ్యానించారు. 'ప్రతి పక్షం సభను పనిచేయనివ్వడం లేదు. ప్రజల సమస్యలను లేవనెత్తలేని ఎంపీలకు అధిక నష్టం జరుగుతుందని అన్నారు. చర్చ లు పార్లమెంటరీ నియమాల ప్రకారం జర గాలని లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ-చైర్మన్ ఇద్దరూ స్పష్టం చేశారని రిజిజు అన్నా రు.ప్రతిపక్ష నేత దేశానికి హాని కలిగించే ప్రమాదకరమైన ఆట ఆడుతున్నారని మండిపడ్డారు.

# గొర్రెల పథకంలో వెయ్యికోట్లకు పైగా అక్రమాలు

-మొదటి పేజీ తరువాయి

చెక్‌బుక్‌లు, పాస్‌బుక్‌లు, డెబిట్ కార్డులు, 31 సెల్‌ఫోన్లు, 20 సిమ్‌కార్డులను సీజ్ చేశారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక కూడా గొర్రెల పంపిణీలో కుంభకోణం జరిగినట్లు- గుర్తించింది. మార్చి 2021తో ముగిసిన కాలానికి సంబంధించిన కాగ్ నిర్వహించిన ఆడిట్‌లో పథకం అమలులో అనేక అవకతవకలు జరిగినట్లు- వెల్లడైంది. లబ్ధిదారుల వివరాలను సరిగ్గా నిర్వహించకపోవడం, రవాణా ఇన్వాయిస్ రికార్డులు అసంపూర్ణంగా ఉండటం, నకిలీ వాహన నంబర్లతో కూడిన ఇన్వాయిస్‌కు చెల్లింపులు చేయడం వంటివి గుర్తించారు. చనిపోయి నికిలో లేని వ్యక్తుల పేరుతో కూడా గొర్రెల యూనిట్లను కేటాయించినట్లు- తేలింది. మొత్తం తెలంగాణవ్యాప్తంగా రూ.వెయ్యి కోట్లకుపైగా అక్రమాలు జరిగాయని ఈడీ అంచనా వేసింది. ఈ కుంభకోణంలో ఎవరి పాత్ర ఎంత, ఇంకా ఎంతమంది అక్రమాలకు పాల్పడ్డారనే విషయంపై దర్యాప్తు కొనసాగిస్తోంది.

# నేను ఏ తప్పు చేయలేదు

**పోలీసుల విచారణలో నమ్రత**

**సృష్టి కేసులో డాక్టర్ నమ్రత కస్టడీ విచారణ**



హైదరాబాద్,ఆగస్ట్1(అక్షరగళం):తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. శుక్రవారం డాక్టర్ నమ్రతను పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. సృష్టి కేసు వ్యవహారంలో తొలిరోజు కస్టడీలో భాగంగా డాక్టర్ నమ్రతను పోలీసులు విచారించారు. సుమారు ఐదు గంటలుగా నమ్రతకు గోపాలపురం పోలీసులు ప్రశ్నలు సంధించారు. నార్త్ జోన్ డీసీపీ కార్యాలయంలో విచారణ కొనసాగుతోంది. అయితే.. చైల్డ్ ట్రాఫికింగ్‌పై అడిగిన ప్రశ్నలకు నమ్రత నోరు మెదపడం లేదని సమాచారం. ఎటువంటి తప్పు చేయలేదంటూ సమాధానం చెబుతున్నట్లు తెలుస్తోంది. తాను ఎవరినీ బెదిరించలేదని, మోసం చేయలేదని పేర్కొంది. నిజానిజలు త్వరలోనే బయటపడుతాయని పోలీసులతో నమ్రత చెప్పినట్లు- తెలుస్తోంది. నమ్రత ఏజెంట్లు, ఆశా వర్కర్ల పాత్రపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఒక్కొక్క దంపతుల వద్ద ఎంత పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారని ప్రశ్నిస్తున్నారు. విజయవాడ, వైజాగ్, హైదరాబాద్ సృష్టి ఫెర్టిలిటీ- బ్రాంచీలపై వివరాలు సేకరిస్తున్నారు. ఇప్పటి వరకూ ఎంతమంది తల్లిదండ్రులకు పిల్లలను సరోగసి పేరుతో విక్రయాలు జరిపారు..? న్యాయవాది వృత్తి పేరుతో కొడుకు జయంత్ కృష్ణ బాధితులను బెదిరించడంపై పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఫెర్టిలిటీ సెంటర్లో నమోదు చేసుకున్న తల్లిదండ్రుల వివరాలపైనా ఆరా తీస్తున్నారు. ఎలాంటి పశ్చాతాపం లేకుండా పిల్లలను దత్తతకు అరేంజ్ చేశామని బహిరంగంగానే నమ్రత చెబుతున్నట్లు- సమాచారం. హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలో ఖైదీగా ఉన్న డాక్టర్ నమ్రతను శుక్రవారం పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. ఐదు రోజులపాటు- నమ్రతను గోపాలపురం పోలీసులు విచారించనున్నారు. నమ్రతపై హ్యూమన్ ట్రాఫికింగ్‌తోపాటు- పలు కేసులు నమోదు అయ్యాయి. పిల్లలు లేని దంపతులను టార్గెట్‌గా చేసుకుని భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు. సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్లో సరోగసి మాటు-న శిశువుల విక్రయాలు, అలాగే ఇతరుల స్పర్మ్ తో పిల్లలు పుట్టేలా చేశారనే ఆరోపణలపై డాక్టర్ నమ్రతను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

తెలుగు దినపత్రిక https://aksharagalam.com

అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం

తెలంగాణ రౌండప్



# రెడ్డి శెట్టి శ్రీనివాస్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ



## శుభాకాంక్షలు తెలిపిన నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి

**కీసర,ఆగష్టు 01,(అక్షర గళం) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా మండల్ జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.శుక్రవారం వారి నివాసంలో నాగారం మున్సిపల్ మాజి చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించారు.పలువురు నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజి చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ.. రెడ్డి శెట్టి శ్రీనివాస్ రెడ్డి సుఖ శాంతులతో వర్ధిల్లాలని,కలకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

## జాయింట్ డైరెక్టర్ సంధ్య..

## సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి





**అమనగల్లు, ఆగస్టు 01 (అక్షర గళం):** పచ్చదనం పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని,విద్యార్థులు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రంగారెడ్డి జిల్లా జాయింట్ డైరెక్టర్ సంధ్య సూచించారు.వన మహోత్సవం,100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఆమనగల్లు మున్సిపాలిటీలో సీడీఎంఎ కార్యాలయం జాయింట్ డైరెక్టర్ సంధ్య సందర్శించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు,మున్సిపల్ సిబ్బంది,వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లతో కలిసి సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయని,ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు.వర్షాకాలంలో వచ్చే వ్యాధులు,వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని సూచించారు.ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూనే తమ ఇంటి పరిసరాల్లో మురుగు,వర్షపు నీరు నిలువకుం డా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.బ్లీచింగ్ పౌడర్,దోమల నివారణ మందు అందుబాటులో ఉంచుకోవాలని,మురుగు నీటి నిల్వలపై బ్లీచింగ్ పౌడర్,దోమల నివారణ మందు చల్లాలని,దోమలు వ్యాప్తి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. కలుషిత నీరు,గాలి,ఆహారం ద్వారా వచ్చే వ్యాధులు,వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం అమృత వాటర్ సప్లై స్కిమ్ లో భాగంగా 32 కోట్లతో నిర్మించబోయే థాంక్స్ స్థలాలను పరిశీలించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్,హెల్త్ ఎగ్జిక్యూటివ్ తిరుపతిరెడ్డి, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక కుంకుమార్చన





**కీసర, ఆగష్టు 01,(అక్షర గళం) :** నాగారం మున్సిపాలిటీలోని వెస్ట్ గాంధీనగర్ కాలనీలోని శ్రీ సిద్ధి వినాయక ఆలయం లో శ్రావణమాసం రెండవ శుక్రవారం సందర్భంగా ఆలయంలో ఘనంగా సామూహిక కుంకుమార్చన పూజలో కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఎంతో భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు కుంకుమార్చన అనంతరం అమ్మవారి ఆశీస్సులను అందుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# నిరాడంబరుడు, పేదల పాలిటి పెన్నిధి కూన వెంకటేష్ గౌడ్

## బిఆర్ఎస్ పార్టీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్,ఆగస్టు 01, (అక్షర గళం ) :** నిరాడంబరుడు, పేదల పాలిటి పెన్నిధి కూన వెంకటేష్ గౌడ్ అని బిఆర్ఎస్ పార్టీ విప్,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గాజుల రామారం పరిధిలోని కె.వి.ఎస్ కన్వెన్షన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన "కూన వెంకటేష్ గౌడ్ విగ్రహావిష్కరణ" కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కూన వెంకటేష్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలతో పేదల అభ్యున్నతికై కృషి చేసిన నేత కూన వెంకటేష్ గౌడ్ ప్రజల గుండెల్లో కలకాలం ఉంటారన్నారు. పేద ప్రజల హృదయంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్న ప్రజా నాయకులు కూన వెంకటేష్ గౌడ్ అని అన్నరు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, గుబ్బల లక్ష్మీనారాయణ మూసా ఖాన్, ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, సమ్మయ్య యాదవ్, హమీద్, శివా నాయక్, జునైద్, ప్రసాద్, వాహీద్, గుబ్బల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.





ఆశలు రేకెత్తిస్తున్న వానాకాలం సీజన్

# పంటలకు జీవం.. అన్నదాతల్లో ఆనందం

**ఆమనగల్లు, ఆగస్టు 01 (అక్షర గళం):** వానాకాలం సీజన్లో సాగు చేసిన పంటలు కళకళలాడుతున్నాయి.ఆమనగల్లు మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు పంటలకు జీవం వచ్చింది.వాటిని చూసి రైతులు మురిసిపోతున్నారు.జొన్న,మొక్కజొన్న,పత్తి,ఆముదం పంటలు ఏపుగా పెరిగాయి.ఈ ఏడాది బోరు బావుల కింద పెద్ద ఎత్తున సాగు చేసిన వరి పంట కూడా పచ్చదనంతో కళకళలాడుతుంది.ఈ సారి పెట్టుబడులకు డోకాలేదని కర్షకులు దీమా వ్యక్తం చేస్తున్నారు.పొలాల్లో రైతులు క్షణం తీరిక లేకుండా పనులు చేస్తున్నారు.కలుపు తీయడం,ఎరువులు చల్లడంలో నిమగ్నమయ్యారు. కూలీలకూ చేతినిండా పని దొరుకుతుంది.ఆమనగల్లు మండలంలో వానాకాలంలో 9,678 ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగయ్యాయి.7,658 ఎకరాలలో పత్తి, 523 ఎకరాలలో జొన్న,850 ఎకరాలలో మొక్కజొన్న,35 ఎకరాలలో కందులు, 580 ఎకరాలలో వరి,రెండు ఎకరాలలో ఆముదం పంట సాగు చేశారు. కాగా ఎరువుల కొరత లేకుండా వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. ఏడీఏ శోభారాణి,ఏవో శ్రీనివాస్ గౌడ్ దుకాణాలను సందర్శించి ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్నారు.వర్షాల నేపథ్యంలో చీడ పీడలు,తెగుళ్లు సోకే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు.

# గిరిజన సంస్కృతికి సీత్లా ప్రతీక

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా



**అమనగల్లు, ఆగస్టు 01 (అక్షర గళం):** గిరిజన సంస్కృతికి,సంప్రదాయాలకు తీజ్ పండుగ ప్రతీక అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా అన్నా రు.శుక్రవారం కడ్తాల్ మండల పరిధిలోని కొండ్రీ గాని బోడు తండాలో సీత్లా భవాని వేడుకలు ఘనం గా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మం డల అధ్యక్షుడు బిచ్యనాయక్‌లు హాజరై మాట్లా డుతూ..గిరి జన యువతులు, మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందంగా జరుపుకునే పండుగ తీజ్ పండుగ అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే తీజ్ పండు గ ఉత్సవాల్లో పాల్గొన్నడం ఆనందంగా ఉందన్నారు. అనాదిగా వస్తున్న ఆచారాలను, సంప్ర దాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని పేర్కొన్నారు.అనంతరం తండా వాసులుయాట నర్సింహా, బిచ్య నాయక్‌లను శాలువాతో ఘ నం గా సన్మానించారు.కార్యక్రమంలో కిసాన్ సెల్ అ ధ్య క్షులు బాలరాజు,యూత్ కాంగ్రెస్ తాలూకా ఉపాధ్య క్షులు షాబుద్దీన్,రమేష్,బిక్కు నాయక్ ,నాగ్య నాయక్,దిప్లా నాయక్,నెజ్జా నాయక్, చందు నాయక్,పాండు నాయక్,కేస్లీ,చంపిల్లి బాయి,రాజీ,మాజీ సర్పంచ్ శారదాబాయి తదితరులు పాల్గొన్నారు.





# రేషన్ కార్డులు నిరంతరం పత్రియ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పశువుల రాజేష్ రెడ్డి

## తోటపల్లి లో లబ్ధిదారులకు రేషన్ కార్డులో అందజేత

**కల్వకుర్తి ఆగస్టు1(అక్షర గళం):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను ప్రజలకు దరి చేరుస్తున్నారని ప్రతి పేదవారికి సన్న బియ్యం ద్వారా ఆ కుటుంబాలలో వెలుగు నింపుతున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తోటపల్లి మాజీ సర్పంచ్ పసుల రాజేష్ రెడ్డి అన్నారు శుక్రవారం కల్వకుర్తి మండల పరిధిలోని తోటపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మట్ట శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పసుల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని పేదవాడి ఆత్మగౌరవం పేదల ఆకలి తీర్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా నూతన రేషన్ కార్డుల శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు రేషన్ కార్డులు ప్రభుత్వ పథకాలలో కాకుండా పేదల జీవితంలో భరోసా కలిగించేందుకు సాధనంగా మారుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల ప్రక్రియ కార్యక్రమాన్ని వేగవంతం చేసిందన్నారు కల్వకుర్తి నియోజకవర్గం లోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో స్థానిక నాయకుల సమక్షంలో ప్రతి అర్హులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని ఈ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులు రేషన్ సరఫరా సేవలతో పాటు ఇతర ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందుతారని తెలిపారు. తోటపల్లి గ్రామంలో ప్రతి హరువునికి రేషన్ కార్డు అందే వరకు బాధ్యతతో పనిచేస్తామన్నారు ఏ ఒక్కరూ ఆ ధైర్య పడవద్దు అని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. అనంతరం రేషన్ కార్డు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ తమ జీవితాలలో వెలుగులు నింపిన ప్రభుత్వానికి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బలగం నారాయణ బొలగం వెంకటయ్య వడ్ల కుమాం ్స్వామి 9వ వార్డు బుడమ జంగయ్య గ్రామ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విడుదల కాని నిధులు అసంపూర్తిగా పనులు

## ఆమనగల్లులో నిలిచిన బంజారా భవన నిర్మాణం

## భవనానికి రెండు కోట్ల రూపాయలు కేటాయింపు

## బిల్లులు అందక పనులు ఆపేసిన కాంట్రాక్టర్

## త్వరగా పూర్తి చేయాలని గిరిజన సంఘాల వినతి



**ఆమనగల్లు, ఆగస్టు 01 (అక్షర గళం):** ఆమనగల్లు పట్టణంలో బంజారా భవన నిర్మాణం నిధుల లేమితో అసంపూర్తిగా నిలిచిపోయింది.దీంతో ఆ భవనం వినియోగంలోకి రాక మూగ జీవాలకు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది.నిధులు పూర్తిస్థాయిలో విడుదల చేసి పనులు పూర్తిచేయాలని గిరిజన సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.ఆమనగల్లులో బంజారా భవనం నిర్మించాలని ఏళ్ల కాలంగా గిరిజనులు ప్రభుత్వాన్ని కోరుతూ వస్తున్నారు.దీంతో 2023లో అప్పటి ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ చొరవతో పట్టణ సమీపంలోని కల్వకుర్తి రోడ్డులో బంజారా భవన నిర్మాణానికి 30 గుంటల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారు.గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.2 కోట్ల నిధులు మంజూరు చేసింది.2023 జూన్ 17న బంజారా భవన్ నిర్మాణానికి అప్పటి కలెక్టర్ హరీష్ తో కలిసి జైపాల్ యాదవ్ శంకుస్థాపన చేశారు.కాగా ఏడాది గడిచినా పనులు ప్రారంభం కాలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2024లో టెండర్లు నిర్వహించి 8 నెలల క్రితం పనులు ప్రారంభించారు.నాలుగు నెలల్లో గోడలు,షెడ్డు నిర్మాణం పనులు పూర్తి చేశారు.రూ.80లక్షల వరకు పనులు చేపట్టినప్పటికీ నిధులు విడుదల కాలేదు.దీంతో నాలుగు నెలల క్రితం కాంట్రాక్టర్ పనులు నిలిపివేశాడు. నిధుల విడుదలకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవ చూపి భవన నిర్మాణం పూర్తి చేయాలని గిరిజన నేతలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# మృతుని కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

**కల్వకుర్తి ఆగస్టు ఒకటి(అక్షర గళం):** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని పద్మశ్రీ నగర్ కాలనీకి చెందిన జంగయ్య అనారోగ్యంతో మృతి చెందాడు ఈ విషయాన్ని తెలుసుకున్న బి ఆర్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తక్షణ సహాయం కింద గురువారం తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమని గణేష్ మృతుని కుటుంబానికి అందించిన హార్థిక సహాయాన్ని మృతుని కుటుంబానికి అందించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టపు కిషోర్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మధు వెంకటేష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కల్వకుర్తి నియోజకవర్గంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటన



**కల్వకుర్తి ఆగస్టు ఒకటి(అక్షరగళం):** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సీఈఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి శనివారం కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలా లలో పర్యటిస్తున్నట్లు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం మీడియాకు తెలిపారు కల్వకుర్తి మండల పరిధిలోని లింగసానిపల్లి గ్రామ నిర్మాణంలో ఉన్న నూతన హనుమాన్ దేవాలయాన్ని ఉదయం 11 గంటలకు సందర్శిస్తారని తర్నికల్ తండాలో మూడవ వసురం నాయక్ కుమారుడి పుట్టినరోజు వేడుకలు ఏఎస్ బాన్క్వెట హాల్ మధ్యాహ్నం రెండు గంటలకు మధ్యాహ్నం జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని అందుబాటులో ఉన్న స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలా షులు అందరూ పాల్గొనాలని కోరారు.



# అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ నాగారం

## అక్రమ నిర్మాణాలకు కొమ్ము కాస్తున్న కమీషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు



**కీసర,ఆగస్టు 01,(అక్షర గళం) :** మేడ్చల్ కీసర మండల పరిధిలోని నాగారం మున్సిపాలిటీ చట్టానికి తూట్లు పొడుస్తు అంతులేని అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు కొందరు.. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ ఎల్ నగర్ లో నాగారం నుండి ఘట్కేసర్ వెళ్లే ప్రధాన రహదారిలో అక్రమ షెడ్ నిర్మాణం ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి రాంపల్లి నుండి చర్లపల్లి వెళ్లే ప్రధాన రహదారిలో అదనపు అంతస్తు నిర్మాణం నిర్మిస్తున్నారని మున్సిపల్ కమిషనర్,టౌన్ ప్లానింగ్ అధికారుల కు ఫిర్యాదు చేసిన నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్న తీరు.జిల్లా కలెక్టర్ ఆదేశాలను కూడా పట్టించుకోని మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు.ఈలాంటి అక్రమ నిర్మాణాలపై అధికారులకు ఫిర్యాదులు వస్తే వాటిని పరిశీలించే లోపే నిర్మాణాలు పూర్తి అవుతున్నాయి%ౌ%మీడియాలో అక్రమ నిర్మాణాలపై కథనాలు వస్తే నోటీసులు ఇవ్వడం హడావిడి చేయడం ఇక్కడ పరిపాటిగా మారి పోయింది..అందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి.ఇప్పుడు ఈ నిర్మాణాలకు రంగు పడినది.సక్రమ నిర్మాణాల,లేక అక్రమ నిర్మాణాల, రంగు పడిరది ఇప్పుడు సక్రమ నిర్మాణాలే అంటున్న అక్రమ నిర్మాణా దారులు.. ఈలాంటి అక్రమ నిర్మాణ దారులకు టౌన్ ప్లానింగ్ అధికారులు కొమ్ము కాస్తున్నారని.. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి తమ ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు నిర్మించి రంగు వేస్తే సక్రమ నిర్మాణాలు ఏలా అవుతాయని స్థానికులు టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రశ్నిస్తున్నారు.. మరి అధికారులు ఏవిధంగా స్పందిస్తారో మరో కథనంలో చూద్దాం.

# కలెక్టర్ మాతృమూర్తికి నివాళులు అర్పించిన నాగర్ కర్నూల్ జిల్లా టిఎన్జీవో నాయకులు

**కల్వకుర్తి ఆగస్టు1(అక్షర గళం):** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాతృమూర్తి కీ.శె . శాంతమ్మ దశదినకర్మ,జనగామ జిల్లా సూరారం గ్రామంలో కార్యక్రమానికి హాజరై జిల్లా కలెక్టర్ను పరామర్శించి, స్వర్గస్తురాలైన శాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమంలో టిఎన్జీవో, టీజీవో జిల్లాఅధ్యక్షులు బావండ్ల వెంకటేష్, పి రాజశేఖర్ రావు,టీజీవో కార్యదర్శి పి సంజీవ, ఉపాధ్యక్షులు కె భరత్ కుమార్, టియన్జీవో కోశాధికారి యండి. షర్ఫోద్దీన్, సభ్యులు జె వినయ్ పాల్గొన్నారు.







# ఎస్సీ వర్గీకరణ రోస్టర్ జీవోనెంబర్ 99 రద్దు చేయాలి

## జాతీయ మాలమహానాడు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం

**కీసర,ఆగస్టు 01,(అక్షర గళం) :** జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాలతో, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం,ఉపాధ్యక్షులు పడిగం ఆంజనేయులు, ఘట్కేసర్ పట్టణ అధ్యక్షుడు ఎజ్జల రఘు, మండల ప్రధాన కార్యదర్శి గుమ్మడి మురళి ఆధ్వర్యంలో ఘట్కేసర్ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం జీవో నెంబర్ 99 కు వ్యతిరేకంగా సామాజిక విద్రోహ దినంగా పాటిస్తూ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేసిన మాల సంఘం నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 01-08-2024 న ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేఖంగా మాల మహానాడు ఆధ్వర్యంలో నేడు సామాజిక విద్రోహ దినంగా ప్రకటించడం జరిగినది. తక్షణమే జీవో నెంబర్ 99 ఉపసంహరించుకొని విద్యార్థుల జీవితాలు భవిష్యత్తులకు తోడ్పడాలని ఎస్సీ 3 కేటగిరి రోస్టర్ పాయింట్లు తగ్గించాలని ఏకపక్షంగా తీర్మానం చేసి మాలల ఉనికి లేకుండా చేసే కుట్రలను పునరాలించుకోవాలని లేదంటే రాబోయే రోజుల్లో మాలల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై పునరాలోచించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మ్యాకల నర్సింగ్ రావు, పడిగం ప్రవీణ్, గడ్డం శ్రీనివాస్,మ్యాకల సునీల్ కుమార్, గుమ్మడి రాము, భాస్కర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో లీకైన మంచినీటి పైప్‌లైన్

## జలమండలి అధికారులతో కలిసి పరిశీలించిన ముప్పు శ్రీనివాస్ రెడ్డి

**కీసర, ఆగస్టు 01,(అక్షర గళం):** నాగారం మున్సిపాలిటీ ప్రధాన రహదారిలోని మారుతి గార్డెన్ వద్ద త్రాగునీరు పైప్లైన్ ఉన్నటువంటి మంచినీటి పైపులైను లీకేజయి త్రాగునీరు వృధాగా పోతున్నాయి. విషయం తెలుసుకున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి స్థానిక కాలనీ వాసులతో కలిసి పైప్లైన్ లీకేజీని పరిశీలించారు. వెంటనే జలమండలి ఏరియా మేనేజర్ సాయి కిరణ్ గౌడ్‌తో ఫోన్‌లో సంభాషించి విషయాన్ని తెలియజేశారు.స్పందించిన జలమండలి అధికారులు సాయి కిరణ్ గౌడ్, జె ఈ హరీష్ అక్కడికి వచ్చి సమస్యను పరిశీలించారు. పైపులైన్ లీకేజీ సమస్యను సరిచేసి, నీటి వృధాను అరికడ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఘనపురం కొండల్ రెడ్డి, మాజీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షులు మొసలి శ్రీనివాస్ రెడ్డి, సకినాల ప్రశాంత్ నాయుడు, గున్నాల శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మంగళపురి వెంకటేష్



కీసర మండల బిజెపి పార్టీ నాయకులు



కీసర మండల సిపిఎం పార్టీ నాయకులు



నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐని కలిసిన పలువురు ప్రముఖులు



ఆర్ జి కే కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్

**కీసర, ఆగస్టు 01,(అక్షర గళం):** కీసర నూతన సీఐ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అర్వపల్లి ఆంజనేయులు ను మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇక్కడ పని చేసిన సీఐ శ్రీనివాస్ బదిలీ పై వెళ్లగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ అర్వపల్లి ఆంజనేయులు ను పలువురు ప్రముఖులు శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోళ్ల కృష్ణ యాదవ్,కీసర మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కోల బాలరాజ్ యాదవ్, సిపిఎం పార్టీ కీసర మండల నాయకులు బంగారు నర్సింగరావు,నాగారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి,దమ్మాయిగూడ మున్సిపల్ మాజి కౌన్సిలర్ మంగళ పూరి వెంకటేష్,సీనియర్ నాయకులు సింగిరెడ్డి వెంకటరెడ్డి,రాగుల అశోక్ ముదిరాజ్,బోడ శ్రీనివాస్ రావు,మండల ప్రధాన కార్యదర్శిలు నల్ల వెంకటరెడ్డి,అబ్ర బోయిన నాగరాజ్, ముదిరాజ్,అన్నోజిగూడ మల్లారెడ్డి,అబ్ర బోయిన జగన్ ముదిరాజ్ గోసుల శ్రీనివాస్,కోల మల్లేష్ యాదవ్,దొంకెని రమేష్ గౌడ్,పండుగ మురళి ముదిరాజ్,దుర్గం వేణు యాదవ్, రవీందర్ యాదవ్, లక్ష్మణ్, కోల శ్రీనివాస్ యాదవ్,ప్రజా ప్రతినిధులు, నాయకులు,సీపీఎం పార్టీ కార్యకర్తలు, సిఐటియు కీసర మండల నాయకులు,జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం ఇందిరమ్మ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రం,చింతకింది అశోక్,బి. వెంకటేష్,రాజు,రవి, అశ్విని మరియు లావణ్య,ఆర్ జికే కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.







# బకాయి పడ్డ ఆస్తి పనులను వసూలలో అలసత్వం వహించరాదు

## 100 వసూలు చేయాలని జైంట్ డైరెక్టర్ బి సంధ్య

**కల్వకుర్తి ఆగస్టు ఒకటి(అక్షర గళం):** కల్వకుర్తి మునిసిపాలిటీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం కల్వకుర్తి పట్టణంలో జరుగుతున్న కార్యక్రమాలను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జైంట్ డైరెక్టర్ బి సంధ్య పుర కమిషనర్ మహమ్మద్ షేక్ తో కలిసి పరిశీలిం చారు ఈ సందర్భంగా వన మహోత్సవ కార్యక్రమాలను దేవరకొండ రోడ్డులో గల ఎం జి పి గర్ల్స్ కళాశాలలో మొక్కలు నాటి నీరు పోసారు అనంతరం విద్యార్థులకు నిర్వహించిన ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి పట్టణంలో ఉన్న బాకీ పడ్డ ఆస్తి పనులను 100% వసూలు చేయాలని వ్యాపార సముదాయాలకు ట్రేడ్ లైసెన్సులను ఇవ్వాలని పలు సూచనలు చేశారు పట్టణ పరిధిలోని నిర్మాణం జరుగుతున్న వాటర్ ట్యాంకులను పరిశీలించిన అనంతరం మున్సిపాలిటీలో డి ఆర్ సి సి సెంటర్ ను సందర్శించి తడి చెత్త పొడి చెత్త లను వేరు చేసే విధానం పై తడి చెత్త తో కంపోజింగ్ చేయడంపై పలు సిబ్బందికి చేశారు ఈ కార్యక్రమంలో ఎయిర్ షబ్బీర్ అహ్మద్ మున్సిపాలిటీ మేనేజర్ రాజకుమారి నోరి శానిటరీ ఇన్స్పెక్టర్ రంగన్న ఎంజిపి గర్ల్స్ కళాశాల ప్రిన్సిపల్ యామిని మహిళా సంఘం సభ్యులు వార్డు ఆఫీసర్లు పుర సిబ్బంది పాల్గొన్నారు.



# గాంధీనగర్ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 01 , (అక్షర గళం ) :** శ్రావణ శుక్రవారం సందర్భంగా శుక్రవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్ లో గల శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్న దాత కన్నమ్మ గోవింద్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి కాలనీ అధ్యక్షులు జల్దా రాఘవులు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రాజేందర్, ఎల్లయ్య, రవి, సాయి గౌడ్, లక్ష్మి నాథ్, శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ, నర్సింహా,తిమ్మయ్య, నవీన్, విజయ్, వెంకట్ సాయి, బిక్షపతి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 01, (అక్షర గళం) :** యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి. వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉపాధ్యాయులకు అలర్ట్..



## వారం రోజుల వ్యవధిలో అన్ని ప్రభుత్వ స్కూళ్లలో ఫేస్ రికగ్నేషన్ అటెండెన్స్ పూర్తి స్థాయిలో అమలు

తెలంగాణ: ప్రభుత్వ పాఠశాలల్లో పారదృకత పెంచేందుకు.. విధులకు ఆలస్యంగా రావడం, డుమ్మాలు కొట్టే ఉపాధ్యాయులకు చెక్ పెట్టడం కోసం ప్రభుత్వం కొత్త రూల్ అమలు చేయనుంది. టీచర్ల హాజరు నమోదు కోసం ఫేస్ రికగ్నేషన్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఆగస్టు 1 నుంచి ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రారంభమై, వారం రోజుల్లో అన్ని పాఠశాలల్లోనూ ఈ విధానం అమలు కానుంది. ఇకపై ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణ నుంచే ఉదయం, సాయంత్రం హాజరు నమోదు చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే విద్యార్థుల హాజరుకు సంబంధించి ఈ విధానం అమలవుతోంది.

సర్కార్ బడుల్లో విధులకు డుమ్మా కొట్టడం.. ఆలస్యంగా వచ్చే టీచర్లకు భారీ షాకిచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం రెడీ అయ్యింది. టీచర్ల హాజరుకు సంబంధించి ప్రభుత్వం కొత్త సిస్టమ్‌ను అమలు చేయనుంది. అదే ఫేస్ రికగ్నేషన్ అటెండెన్స్ విధానం(ఎఫ్ఆర్ఎస్). ఆగస్టు 1నుంచి సర్కార్ బడుల్లో దీన్ని అమల్లోకి తీసుకువస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో పారదర్శకతకు పెద్ద పీట వేసేందుకు తెలంగాణ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. దీని అమలుకు సంబంధించి.. ఇప్పటికే జిల్లా విద్యాశాఖాధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆగస్టు 1 నుంచి ఇది ఎంపిక చేసిన పాఠశాలల్లోనే అమల్లోకి వస్తుండగా.. వారం రోజుల వ్యవధిలో అన్ని ప్రభుత్వ స్కూళ్లలో ఫేస్ రికగ్నేషన్ అటెండెన్స్ పూర్తి స్థాయిలో అమలు చేయనున్నారు.

ఈ విధానంలో.. ఉపాధ్యాయులు పని చేస్తున్న పాఠశాల ప్రాంగణం నుంచే వారి హాజరు వివరాలు అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం జియో కోఆర్డినేట్ అటెండెన్స్ అమలు కానుంది. దీనిలో భాగంగా టీచర్లు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం స్కూల్ ఆవరణ నుంచే లాగిన్, లాగౌట్ అవుతూ.. హాజరు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ విధానం వల్ల తరచుగా స్కూళ్లకు డుమ్మాలు కొట్టే ఉపాధ్యాయులపై చర్యలు తీసుకునేందుకు అవకాశం లభించనుంది. ఇప్పటికే విద్యార్థులకు ఎఫ్ఆర్ఎస్ హాజరు ప్రక్రియ అమలవుతుండగా నేటి నుంచి టీచర్లకు కూడా ఇదే విధానంలో హాజరు ప్రక్రియ అమలు కానున్నది.

సర్కార్ బడిలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం కొత్తగా రూపొందించిన డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ద్వారా ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ హాజరు విధానాన్ని అమలు చేస్తున్నారు. దీని వల్ల ఆ రోజు క్లాస్‌కి ఎంత మంది విద్యార్థులు వచ్చారు.. మొత్తం పాఠశాలకు ఎంత మంది హాజరయ్యారు.. ఏ సమయంలో హాజరు తీశారు అనే వివరాలు నేరుగా ప్రభుత్వానికే తెలియనున్నవి. ఈ విధానం అమలు వల్ల మధ్యాహ్న భోజనం నిర్వహణ పారదర్శకంగా అమలు కొనసాగుతుంది.

ఇటీవల ఇదే యాప్‌లో స్టాఫ్ అనే విభాగాన్ని యాడ్ చేసి.. కొద్దిరోజుల పాటు ట్రయల్ నిర్వహించారు. ఇక ఆగస్టు 1నుంచి టీచర్లకు కూడా ఎఫ్ఆర్ఎస్ అమలు చేయాలని ఆదేశాలు రావడంతో విద్యాశాఖ అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకున్నారు. ఈ విధానంలో ప్రతి టీచర్ పాఠశాలకు వచ్చినప్పుడు.. తిరిగి వెళ్లేటప్పుడు తప్పకుండా ముఖం ఆధారంగా హాజరు నమోదు చేయాలి. దీని వల్ల టీచర్ల హాజరు మెరగవుతుందని భావిస్తున్నారు. నేటి నుంచి అనగా ఆగస్టు 1 నుంచి ఇది అమల్లోకి రానుంది.



# గ్రేటర్ వరంగల్ పరిధిలో కొత్త పార్కులు..

తెలంగాణ: రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వరద నీరు వృథాగా పోకుండా అధికారులు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లోని ముంపు సమస్య అధికంగా ఉండటంతో.. రహదారులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రతిపాదనలు పంపినట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశించారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో.. వరద నీరు వృథాగా పోకుండా అధికారులు కీలక చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని అధికారులు వరదల నియంత్రణకు 'స్పాంజ్ పార్కులను' ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ముంపు సమస్య ఎక్కువగా ఉన్నందున, రహదా రులు, లోతట్టు ప్రాంతాల్లోని వర్షపు నీటిని భూమిలోకి ఇంకించడానికి ఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు సీడీఎంఏ టీకే. శ్రీదేవి ఆదేశాలు జారీ చేశారు.

**స్పాంజ్ పార్కుల ఆవశ్యకత..**

స్పాంజ్ పార్కులు అనే ఆలోచన చెన్నై నగరం నుంచి ప్రేరణ పొందింది. సుమారు 11 ఏళ్ల క్రితం చెన్నై నగరాన్ని వరదలు తీవ్రంగా ముంచెత్తాయి. రహదారులు, కాలనీలు, విమానాశ్రయం పూర్తిగా నీట మునిగి ఐదు, ఆరు రోజుల పాటు జనజీవనం స్తంభించింది. ఈ అనుభవం నుంచి పాఠాలు నేర్చుకొని, వరద ముంపును తగ్గించడానికి చెన్నైలో 57 స్పాంజ్ పార్కులను ప్రతిపాదించగా, ప్రస్తుతం 21 పార్కులు నిర్మాణ దశలో ఉన్నాయి. స్పాంజ్ పార్కులు అనేక ప్రయోజనాలను అందిస్తాయి.. వాటిలో వర్షపు నీటిని నిల్వ చేయడం ద్వారా వరదల తీవ్రతను గణనీయంగా తగ్గిస్తాయి. ఈ పార్కులలో నిల్వ ఉన్న నీరు భూమిలోకి ఇంకి, భూగర్భ జలాల మట్టాన్ని పెంచుతుంది, తద్వారా వేసవిలో ఎదురయ్యే నీటి ఎద్దడిని అధిగమించవచ్చు. ఈ పార్కులను పచ్చదనంతో నిండిన ప్రాంతాలుగా అభివృద్ధి చేయవచ్చు.. ఇది నగరంలో పచ్చదనాన్ని పెంచడానికి దోహదపడుతుంది. అంతే కాకుండా.. ఈ పార్కుల నిర్మాణం తక్కువ ఖర్చుతో కూడుకున్నది.. కానీ ఎక్కువ ప్రయోజనాలను అందిస్తుంది.

**గ్రేటర్ వరంగల్ ప్రణాళికలు..**

గ్రేటర్ వరంగల్ పరిధిలో 45 లోతట్టు ప్రాంతాలు.. అలాగే వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో 25 ప్రధాన రహదారులకు తరచుగా వరద ముంపు సమస్య ఉంది. ఇలాంటి ప్రాంతాల్లోనే స్పాంజ్ పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ సంచాలకురాలు ఆదేశించారు. వరంగల్, హనుమకొండలోని కొన్ని కీలక ప్రాంతాలు, ఇక్కడ స్పాంజ్ పార్కులను ఏర్పాటు చేయాలని ఇంజినీర్లు సూచిస్తున్నారు. కాజీపేట ఎన్ఐటీ, హనుమకొండ వడ్డేపల్లి సెంటర్, అదాలత్ సెంటర్, నక్కలగుట్ట, కేయూసీ కూడలి, హనుమకొండ చౌరస్తా, అలంకార్, వరంగల్‌లో ములుగురోడ్, ఎంజీఎం సెంటర్, కాశీబుగ్గ, వరంగల్ అండర్‌బ్రిడ్జి, హంటర్‌రోడ్, పాపయ్యపేట వంటి ప్రాంతాల్లో వీటిని నిర్మించున్నట్లు తెలుస్తోంది. నక్కలగుట్ట సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఇప్పటికే స్పాంజ్ పార్కు తరహాలో భారీ ఇంకుడు గుంత నిర్మాణం జరుగుతోంది. ఇది 9/5 అడుగుల పొడవు, 6/4 అడుగుల వెడల్పుతో 228 క్యూబిక్ మీటర్ల లోతు ఉంటుంది. ఇలాగే హసన్‌పర్తి, చింత గట్టు, టేకులగూడెం, తరాలపల్లి విలీన గ్రామాల్లో కూడా ఇలాంటి ప్రాజెక్టులు మొదలయ్యాయి. ఈ నమూనాను అనుసరించి, వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో స్పాంజ్ పార్కుల ఏర్పా టుకు తగిన స్థలాలను గుర్తించాలని కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. ఈ చర్యలతో వర్షాకాలంలో ప్రజలకు వరద కష్టాలు తీరుతాయని అధికారులు ఆశిస్తున్నారు.

# 40 కులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలంటూ ప్రభుత్వానికి లేఖ



తెలంగాణ: కేంద్రం ఓబీసీ జాబితాలో 40 కులాలను చేర్చాలంటూ రాష్ట్రం బీస కమిషన్ ఛైర్మన్.. కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం చర్చనీయాంశమైంది. మరి దీనిపై కేంద్ర ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి. అలానే రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు సాధ్యం అవుతుందా లేదా అన్నదానిపై ఇంకా క్లారిటీ రాలేదు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ల అంశంపై వాడీవేడి చర్చ సాగుతోంది. స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ.. రూపొందించిన బిల్లులను తెలంగాణ అసెంబ్లీ ఆమోదించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాల కోసం పెంచిన రిజర్వేషన్లను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ దిశగా పంచాయతీరాజ్ చట్టం, 2018కి సవరణలు చేయాలని నిర్ణయించి.. తగిన ఆర్డినెన్సు ముసాయిదాను సిద్ధం చేసింది. దీన్ని గవర్నర్ ఆమోదం కోసం పంపారు.

బీసీల రిజర్వేషన్ అంశం ఓ కొలిక్కి వస్తే.. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు మార్గం సుగమం అవుతోంది. ప్రస్తుతం బీసీల రిజర్వేషన్లపై కేంద్రం, రాష్ట్రంలో జోరుగా చర్చ సాగుతోంది. ఇదిలా ఉంటే.. మరో 40 కులాలాను ఓబీసీ జాబితాలో చేర్చాలంటూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం సంచలనంగా మారింది. తెలంగాణంలో అదనంగా ఉన్న 40 కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలంటూ బీసీ కమిషన్ ఛైర్మన్ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం సంచలనంగా మారింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటయిన తర్వాత రాష్ట్ర బీసీ జాబితాలో 112 కులాలు ఉండేవని బీసీ కమిషన్ ఛైర్మన్ తెలిపారు. అయితే 2016లో కేంద్రం విడుదల చేసిన ఓబీసీ జాబితాలో మాత్రం 90 కులాలు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. ఆ తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం.. మరో 17 కులాలను బీసీ జాబితాలో చేర్చింది. దీంతో తెలంగాణలో మొత్తం బీసీ కులాల సంఖ్య 130కి చేరాయని తెలిపారు. అయినా ఇప్పటికి కూడా కేంద్ర ఓబీసీ జాబితాలో 90 కులాలే ఉన్నాయని... మిగతా ఈ 40 కులాలను ఇంకా చేర్చలేదని ఆయన వెల్లడించారు.

ఈ క్రమంలో బీసీ కమిషన్ ఛైర్మన్ గురువారం కేంద్ర సామాజిక న్యాయ, సాధికారిత మంత్రి వీరేంద్ర కుమార్‌కు లేఖ రాశారు. ఈ 40 కులాలను కేంద్రం ఓబీసీ జాబితాలో చేర్చాలని కోరారు. కొత్త కులాల చేర్పు అంశంపై.. రాష్ట్ర ప్రభుత్వం 2016 నుంచి కేంద్రాన్ని కోరుతోందని గుర్తు చేశారు. గతంలో 2021 డిసెంబర్‌లో, 2023 సెప్టెంబర్‌లో జాతీయ బీసీ కమిషన్ విచారణలు జరిగాయని.. అయినా కేంద్రం ప్రభుత్వం మాత్రం దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని వెల్లడించారు. తెలంగాణలో కొన్ని రోజుల క్రితం 26 కులాలను బీసీ జాబితాలో చేర్చాలనే డిమాండ్ తెర మీదకు వచ్చిన సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీ కులాల జాబితా నుండి తొలగించిన 26 కులాలపై.. బీసీ కమిషన్ చేపట్టిన విచారణ చేపట్టడంతో ఈ అంశం తెర మీదకు వచ్చింది. రాష్ట్ర వెనుకబడిన తరగతుల జాబితా నుంచి కొన్ని కులాల తొలగింపు అంశంలో.. బీసీ కమిషన్ బహిరంగ విచారణను నిర్వహించింది.




# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో గిరిజనులకు సీట్లు..

హైదరాబాద్: హైదరాబాద్‌లో బెస్ట్ స్కూల్ అంటే అందరికి ముందుగా గుర్తుకు వచ్చేది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ . ప్రస్తుతం సమాజంలో ఉన్న ఎందరో సినీ, రాజకీయ, ఇతర రంగాలకు చెందిన సెలబ్రిటీలు.. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో చదివిన వారే. దీనిలో సీటు సంపాదించడం అంత తేలిక కాదు. అయితే ఇది కార్పొరేట్ స్కూల్ అయినప్పటికీ.. బలహీన వర్గాల వారి పిల్లలకు కూడా అడ్మిషన్లు ఇస్తుంది. దీనిలో భాగంగా బేగంపేట, రామంతాపూర్‌లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో 2025-25 సంవత్సరానికి సంబంధించి ఒకటో తరగతిలో ప్రవేశానికి గిరిజన పిల్లల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఆర్.కోటాజి గురువారం ప్రకటించారు. ఈ కోటాలో మొత్తం ఆరు సీట్లు ఉండగా.. బాలురకు 4, బాలికలకు 2 సీట్లు కేటాయించినట్లు ఆర్ కోటాజి తెలిపారు. ఇందులో ఉపకులాల వారీగా విభజిస్తే.. లంబాడాలకు 2, ఎరుకలకు 1, ఇతర గిరిజన తెగలకు 3 సీట్లను రిజర్వ్ చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ఎంపిక లాటరీ పద్ధతి ద్వారా జరుగుతుందని తెలిపారు.

**అర్హులు, దరఖాస్తు విధానం..**

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో సీటు పొందాలనుకునే వారు హైదరాబాద్ జిల్లాకు చెందిన వారై ఉండాలి. అలానే దరఖాస్తు చేసే చిన్నారి 2018 జూన్ 1 నుంచి 2019 మే 31 మధ్య జన్మించి ఉండాలి. అభ్యర్థుల తల్లిదండ్రుల ఏడాది ఆదాయం రూ.2 లక్షల లోపు ఉండాలని తెలిపారు. దీనికి దరఖాస్తు చేసుకోవాలని భావించిన వారు.. ఈ నెల 8 లోపు లక్డికాపూల్‌లోని కలెక్టరేట్‌లో అప్లికేషన్లు ఇవ్వాలని కోటాజి వెల్లడించారు.అలాగే ఎస్సీ కులాల వారు కూడా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఒకటో తరగతి అడ్మిషన్ల దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వీరు నాంపల్లి చంద్ర విహార్‌లోని ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఆఫీసులో దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. ఆసక్తి ఉన్న వారు త్వరపడాలని.. విద్యార్థుల ఎంపిక లాటరీ పద్ధతిలో జరుగుతుందని తెలిపారు. ఇదిలా ఉంటే రేవంత్ సర్కార్.. బేగంపేట, రామంతా పూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్‌లో అడ్మిషన్స్ పొందే గిరిజన విద్యార్థులకు రెండు హాస్టళ్లు మంజూరు చేస్తూ జీవో జారీ చేసిన సంగతి తెలిసిందే. బేగంపేట, రామంతాపూర్ రెండు చోట్ల ఒక్కోటి చొప్పున బాల బాలికలకు వేరు వేరుగా ఈ హాస్టళ్లు నిర్మిస్తున్నారు. అది కూడా వచ్చే విద్యా సంవత్సరం (2025-26) నుంచి అందుబాటులోకి రానున్నాయి. ఈ రెండు ప్రాంతాల్లో హాస్టల్స్ నిర్మాణం కోసం ప్రభుత్వం కోటిన్నర రూపాయల వరకు ఖర్చు చేయనుంది.

# హైవే విస్తరణకు ప్రతిపాదనలు..

తెలంగాణ: రోడ్డు మార్గాల అభివృద్ధిలో భాగంగా, గండి మైసమ్మ నుండి మెదక్ వరకు ఉన్న 675డీ జాతీయ రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించేందుకు ప్రతిపాదనలు రెడీ చేస్తున్నారు అధికారులు. ప్రస్తుతం రెండు లేన్లుగా ఉన్న ఈ హైవేని ఫోర్ లేన్‌గా విస్తరిస్తే.. ఈ మార్గంలో రద్దీ తగ్గడమే కాకుండా ప్రమాదాలు కూడా తగ్గుతాయని భావిస్తున్నారు.రద్దీని దృష్టిలో పెట్టుకుని పలు జిల్లాల్లో హైవేలను విస్తరించడం, బైపాస్ రోడ్ల నిర్మాణం, కొన్నింటిని ఫోర్ లేన్లుగా మార్చేందుకు చర్యలు తీసుకుంటుంది. ఈక్రమంలో తాజాగా ఓ జిల్లాలోని హైవే విస్తరణకు ప్రతిపాదనలు చేశారు. దీన్ని ఫోర్ లేన్‌గా మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం టూ లేన్‌గా ఉన్న నేషనల్ హైవే 675డీ ని ఫోర్ లేన్‌గా విస్తరించేందుకు అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. హైదరాబాద్ శివారు గండి మైసమ్మ నుంచి మెదక్ వరకు 4 లేన్‌గా మార్చేందుకు ప్రతిపాదనలు చేశారు. త్వరలోనే దీని విస్తరణ పనులకు కేంద్రం నుంచి ఆమోదం వస్తుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావ్ ప్రకటించారు.

హైవేని విస్తరించడంతో పాటుగా, బైపాస్ రోడ్డుకు ఆమోదం లభించి.. ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే ఈ మార్గంలో ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందంటున్నారు. హైద్రాబాద్ బాలానగర్ నుంచి నర్సాపూర్ మీదుగా మెదక్ టౌన్‌కి గతంలో సింగి ల్ రోడ్డే ఉండేది. అయితే ఈ మార్గంలో వాహనాల సంఖ్య పెరగడంతో స్టేట్‌హైవేగా ఉన్న ఈ రోడ్డును 2017-18లో నేషనల్ హైవేగా మార్చారు. అయితే మెదక్ జిల్లాలో పర్యాక ప్రాంతాలు ఎక్కువగా ఉండటం.. పక్కనే బోధన్, బాన్సువాడ డిపోల ఆర్టీసీ బస్సులు అధికంగా ఈ రూట్లోనే రాకపోకలు సాగిస్తుండ టంతో రద్దీ విపరీతంగా పెరిగింది. పైగా దీన్ని కొంత మేర మాత్రమే 4 లేన్ రోడ్డుగా విస్తరించి, డివైడర్ ఏర్పాటు చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లు రద్దు చేసిన అధికారులు..

తెలంగాణ: ఆగస్టు 15 నాటికి పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి ఒకేసారి పెద్ద సంఖ్యలో గృహ ప్రవేశం చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇదిలా ఉంటే తాజాగా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి కీలక అప్డేట్ వచ్చింది. అధికారులు 1,950 మంది ఇందిరమ్మ ఇళ్లను రద్దు చేశారు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లను కేటాయించేందుకు ప్రభుత్వం ఎంత పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నా.. కొన్ని చోట్ల అనర్హులకు ఇళ్లు దక్కుతు న్నాయి. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న తప్పులతో అనర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతున్నట్లు అధికారులు గుర్తించారు. హౌసింగ్ వెరిఫికేషన్ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన తనిఖీల్లో 1,950 మంది అనర్హులు ఇందిరమ్మ ఇళ్లు పొందినట్లు వెల్లడైంది. బేస్‌మెంట్ పూర్తయిన తరువాత.. మొదటి విడతలో భాగంగా రూ. లక్ష చెల్లించే సమయంలో ఈ 1,950 మంది అనర్హులను గుర్తించారు. దీనిపై హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ మాట్లాడుతూ.. వెంటనే వీరికి మంజూరు చేసిన ఇండ్లను రద్దు చేసి.. వీరికి బదులు కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందుకు బాధ్యులైన సెక్రటరీలను సస్పెండ్ చేశాలని తెలిపారు. ఈ పథ కానికి సంబందించి మొదడి విడతలో.. సొంత జాగా ఉండి ఇల్లు లేని వారికే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తున్నామని ఏండీ గౌతమ్ తెలిపారు. తనిఖీల్లో అనర్హులుగా గుర్తించిన ఈ 1,950 మంది గతంలోనే ఇంటి నిర్మాణం ప్రారం భించి.. బేస్‌మెంట్ వరకు నిర్మించి వదిలేసిన వారని తెలిపారు. పంచా యతీ సెక్రటరీలు వీరి ఫొటోలను యాప్‌లో అప్‌లోడ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి దశల వారీగా పలువురు అధికారులు.. ఆపై కలెక్టర్ ఆమోదం తెలిపిన తర్వాతే లబ్ధి దారులకు బిల్లులు చెల్లి స్తున్నామని అన్నారు. అయినప్పటికీ కొన్ని చోట్ల తప్పులు జరిగి.. అనర్హులు కూడా ఇళ్లు పొందారని వెల్లడించారు.

# పగలు రూ.50 రాత్రి రూ.100

తెలంగాణ: ఆర్టీసీ ప్రయాణికులకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా మరో బస్సుల్లో ఛార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. రాత్రిపూట ప్రయాణించేవారికి రూ.100, పగటిపూట ప్రయాణించేవారికి రూ.50 చొప్పున ఛార్జీలు పెరిగాయి. విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు ఈ పెరిగిన ఛార్జీలు వర్తించనున్నవి. ఇదివరకే బస్ పాస్ ఛార్జీలను పెంచిన ఆర్టీసీ, ఇప్పుడు పుష్పక్ బస్సుల్లోనూ పెంచడంతో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైగా ఈ ధరల పెంపు గురించి ఆర్టీసీ నుంచి ఉలాంటి ప్రకటన లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**ఆ బస్సుల్లో ఛార్జీల పెంపు..**

ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ వరుస షాకులిస్తుంది. కొన్ని రోజుల క్రితమే బస్ పాస్ ఛార్జీలను పెంచింది. వీటిని 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్‌ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. సాధారణ ప్రజలతోపాటు స్టూడెంట్ పాస్ ధరలను సైతం పెంచుతూ నిర్ణయం తీసుకుని సామాన్యుల జేబుకు చిల్లు పెట్టింది. ప్రస్తుతం ఆర్టీసీ బస్సుల్లో బస్ పాస్ కోసం సామాన్యులు సుమారు 2 వేల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఈ నిర్ణయంపై ఆగ్రహం వ్యక్తం చేసినా లాభం లేకుండా పోయింది. బస్ పాస్ ఛార్జీల పెంపు నిర్ణయంపై ఆర్టీసీ వెనక్కి తగ్గలేదు. ఇదిలా ఉండగానే తాజాగా మరోసారి ఛార్జీల పెంపు నిర్ణయంతో వార్తల్లో నిలిచింది ఆర్టీసీ.

పుష్పక్ బస్సుల్లో ప్రయాణించే వారికి టీజీఎస్‌ఆర్టీసీ భారీ షాక్ ఇచ్చింది. వీటిల్లో




ప్రయాణించే వారి వద్ద నుంచి రాత్రిపూట రూ. 100, పగటి పూట రూ. 50 ఛార్జీలు పెంచి ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతున్నట్లు తెలుస్తోంది. పుష్పక్ బస్సుల్లో సామాన్యులు ప్రయాణించారు. ఇవి నగరంలో పలు ప్రాంతాల నుంచి విమానాశ్రయానికి ప్రయాణికులను చేర వేస్తాయి. అయితే తాజాగా ఈ పుష్పక్ బస్సుల్లో ఛార్జీలు పెంచడంపై ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితమే తెలంగాణ ఆర్టీసీ.. బస్ పాసుల ధరతో పాటు 24 టికెట్ ఛార్జీలు పెంచి ప్రయాణికులకు భారీ షాకిచ్చింది. ఇదిలా ఉండగా.. తాజాగా ఎయిర్‌పోర్టు రూట్లలో నడిచే పుష్పక్ బస్సులో ఏకంగా రూ. 100 పెంచి.. ప్రయాణికులను నిలువుదోపిడి చేస్తుంది. అది కూడా పగటి వేళ ఒక రకంగా.. రాత్రి పూట ఒకరకంగా ఛార్జీలు వసూలు చేస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. పుష్పక్ బస్సుల్లో ప్రయాణించే వారి వద్ద ఉదయం 6 నుంచి రాత్రి 9.55 గంటల వరకు రూ.350 ఛార్జీ వసూలు చేస్తున్నారు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు పుష్పక్ బస్సుల్లో ఎయిర్‌పోర్ట్‌కి వెళ్లేఒక్కో ప్రయాణికుడికి రూ. 450 ఛార్జీ వసూలు చేస్తున్నారు. పైగా ఈ పెంపు గురించి ఎలాంటి ముం దస్తు సమాచారం లేకుండానే ఆర్టీసీ బస్ ఛార్జీలను పెంచుతోందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రయాణికులను ఆకర్షించడం కోసం టీజీఎస్‌ఆర్టీసీ పలు రూట్లలో టికెట్ ధరలపై డిస్కౌంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. హైదరాబ్బాద్ నుంచి బెంగళూరు, విజయ వాడ మార్గాల్లో రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. భాగ్యనగరం నుంచి విజయవాడ, బెంగళూరు రూట్లలో వెళ్లే బస్సు టికెట్లపై భారీ డిస్కౌంట్ ప్రకటించింది.

# వర్సిటీకి మరో ఇంజనీరింగ్ కళాశాల మంజూరు..

తెలంగాణ: ఈ సంవత్సరం ఇంజినీరింగ్ ప్రవేశాలు కోరుకునే విద్యార్థులకు ఇది నిజంగా గుడ్ న్యూస్ అనే చెప్పాలి. ప్రస్తుతం రాష్ట్రంలో మొదటి, రెండో విడత ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ పూర్తవ్వగా.. ఎప్‌సెట్‌లో విద్యార్థులు సాధించిన ర్యాంకుల ఆధారంగా సీట్లను కేటాయించారు. తుది విడత కౌన్సెలింగ్ ఆగస్టు 5వ తేదీ నుంచి ప్రారంభం కానుండగా.. దీని కోసం విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీనితో పాటు బీ కేటగిరి సీట్లకు కూడా నోటిఫికేషన్ విడుదల కావడంతో వాటిలో చేరేందుకు కూడా విద్యార్థులు ఆసక్తి చూపిస్తున్నారు.

**తెలంగాణలో ఇంజినీరింగ్ సీట్ల సంఖ్య..**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 300కు పైగా ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయి. వీటిలో ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల కింద నడుస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి లెక్కల ప్రకారం, సుమారు 171 ఇంజినీరింగ్ కళాశాలల్లో 1,07,218 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇదిలా ఉండగా.. నిజామాబాద్ జిల్లాలోని డిచ్‌పల్లిలో ఉన్న తెలంగాణ విశ్వవిద్యాలయానికి ఒక కొత్త ఇంజినీరింగ్ కళాశాలను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన జీవో జారీ చేసింది. ఈ కొత్త కళాశాల ప్రస్తుత విద్యా సంవత్సరం (2025-26) నుంచే తన కార్యకలాపాలను ప్రారంభిస్తుంది. ఇందులో 4 బీటెక్ కోర్సులను ప్రవేశపెట్టేందుకు అనుమతి చ్చారు. ఆ కోర్సులు.. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ ఆర్టిఫి షియల్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఐటీ, డేటా సైన్స్. ఈ ప్రతి కోర్సులోనూ 60 సీట్లు ఉంటాయి. దీనికి అదనంగా.. ఈడబ్ల్యూఎస్ (ఆర్థికంగా వెనుకబడిన వర్గాల) కోటా కింద మరో 10 శాతం, అంటే 24 సీట్లు కలుస్తాయి.

అక్షరగళం

# సంపాదకీయం

## విపత్తు సాయం కోసం ప్రత్యేక దళం!

విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది.విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు,ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విపత్తులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ఈ దిశగా ఆలోచ నలు చేసి ఆచరణకు సిద్ధపడాలి. ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్టీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వర సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక శిక్షిత సిబ్బందంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్తితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తిం చాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకో వాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని విలవిల్లా డుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహాయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్టపరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. ఇకపోతే విపత్త బృందం ఉంటే నష్టం అంచనా కూడా వెంటనే గుర్తించవచ్చు. లేకుంటే కేంద్రబృందం ఎప్పుడో నెల తరవాత రావడం...పోటోలు చూడడం.. అంచనా వేయడం జరుగుతోంది. అలా గాకుండా వెంటనే నష్టం అంచనాలు కూడా జరిగిపోవాలి. సహాయక చర్యలతో పాటు పునరావాస చర్యల్లో కూడా ఈ బృందాలు పాల్గొనేలా చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలతో పాటు సకాలంలో సాయం అందగలదు.

## ప్రజ్వల్ రేవణ్ణ రేపిస్టే

### దోషిగా తేల్చిన ప్రత్యేక కోర్టు..

### నేడు తీర్పును ప్రకటించే అవకాశం

బెంగళూరు,ఆగస్ట్1(అక్షరగళం):అత్యాచారం కేసులో జేడీఎస్ అధినేత దేవెగౌడ మనవడు, కర్ణాటక మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ దోషిగా తేలాడు. బెంగళూరు ప్రత్యేక న్యాయస్థానం శుక్రవారం ఈ తీర్పును వెలువరించింది. దీనిపై శనివారం శిక్ష ఖరారు చేయనుంది. ఈ తీర్పు వినగానే ప్రజ్వల్ కోర్టు గదిలోనే కంటతడి పెట్టుకున్నాడు. ప్రజ్వల్ అత్యాచారానికి పాల్పడ్డాడని, ఆ దారుణాన్ని రికార్డు చేసి బెదిరించేవాడంటూ ఓ మహిళ సైబర్ క్రైమ్ స్టేషన్‌లో గతేడాది ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేక బృందం దర్యాప్తు చేసి 2వేల పేజీల ఛార్జిషీట్ దాఖలు చేసింది. విచారణలో భాగంగా 123 ఆధారాలను సేకరించింది. దీనిపై ప్రత్యేక న్యాయస్థానంలో డిసెంబర్ 31, 2024న విచారణ ప్రారంభమైంది. ఫోరెన్సిక్ ఆధారాలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. గతేడాది లోక్‌సభ ఎన్నికల వేళ హాసన సెక్స్ కుంభకోణం కర్ణాటకలో ప్రకంపనలు సృష్టించిన సంగతి తెలిసిందే. అప్పుడు ఓ మహిళ షాకింగ్ విషయాలు వెల్లడించింది. తన తల్లిపై కొన్నేళ్ల క్రితం బెంగళూరులోని నివాసంలో ప్రజ్వల్ రేవణ్ణ అత్యాచారానికి పాల్పడినట్లు- ఆరోపించింది. దీనికి సంబంధించి సిట్ అధికారుల ఎదుట వాంగ్మూలాన్ని ఇచ్చింది. అంతే కాకుండా ప్రజ్వల్ వీడియో కాల్‌లో బెదిరించి తన దుస్తులు విప్పించినట్లు- తెలిపింది. అందుకు నిరాకరిస్తే.. నాకు, మా అమ్మకు హాని తలపెడతానని బెదిరించేవాడని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. తాము ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగానే.. తన తండ్రిని ఉద్యోగం నుంచి తొలగించారని పేర్కొంది. తన నివాసంలో పనిచేసే మహిళలను ప్రజ్వల్ వేధింపులకు గురిచేశాడని తెలిపింది. ప్రజ్వల్ బాధితుల్లో ఎంతో మంది మహిళలు ఉన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

## కానిస్టేబుళ్ల ఫలితాలు విడుదల




అమరావతి,ఆగస్ట్1(అక్షరగళం): ఏపీలో 6,100 పోలీసు కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీకి సంబంధించి తుది ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. మంగళగి రిలోని డీజీపీ కార్యాలయంలో హోంమంత్రి అనిత వీటిని విడుదల చేశారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ ఆర్.కె.మీనా పలువురు ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. గండి నానాజి 168 మార్కులతో ప్రథమ స్థానంలో, జి.రమ్య మాధురి (159) రెండో స్థానంలో, మెరుగు అచ్యుతారావు (144.5) మూడో స్థానంలో నిలిచారు.

# జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డుల ప్రకటన

### ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కి అవార్డు

### ఉత్తమ నటులుగా షారుక్ ఖాన్, విక్రాంత్ మస్సే

### ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ

### ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి

### బలగం పాటకు ఉత్తమ గేయరచయిత అవార్డు







న్యూఢిల్లీ,ఆగస్ట్1(అక్షరగళం): 2023 సంవత్సరానికి సంబంధించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డులను కేంద్రం ప్రకటించింది. ఈ అవార్డుల జ్యూరీ కమిటీ- శుక్రవారం కేంద్ర సమాచారం, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు నివేదికను అందజేసింది. మొత్తం 15 విభాగాల్లో అవార్డులను జ్యూరీ ఈ సందర్భంగా ప్రకటించింది. ఇక జాతీయ ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కు అవార్డు దక్కింది. జాతీయ ఉత్తమ నటుడి అవార్డును ఇద్దరు నటులు పంచుకోవడం విశేషం. షారుక్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే (12క్లాస్ ఫెయిల్)లు ఉత్తమ నటుడి అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ (మిస్సెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే - హిందీ) అవార్డుకు ఎంపికైంది. ఉత్తమ దర్శకుడి అవార్డు 'ది కేరళ స్టోరీ' డైరెక్టర్ సుదీప్తో సేన్‌ను వరించింది. జాతీయ అవార్డుల్లో తెలుగు సినిమా సత్తా చాటింది. ఉత్తమ తెలుగు చిత్రంగా ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరీ'కి అవార్డు దక్కడం విశేషం. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ)లో హన్-మాన్ చిత్రం అవార్డు అందుకోగా.. ఉత్తమ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ (బలగం) అవార్డు దక్కించుకున్నాడు. ఇక హన్-మాన్ చిత్రానికి యాక్షన్ డైరెక్టర్స్‌గా నందు, పృథ్వీ పని చేశారు. బలగం సినిమాలోని ఊరు పల్లెటూరు సాంగ్‌కు జాతీయ అవార్డు దక్కింది. ఇక ఉత్తమ స్క్రీన్ ప్లే అవార్డును సాయి రాజేశ్ , నీలమ్ (బేబీ తెలుగు), రామ్ కుమార్, బాలకృష్ణన్ (పార్కింగ్ - తమిళం) అందుకున్నారు. ఉత్తమ నేపథ్య గాయకుడు పీవీయన్‌యస్ రోహిత్ (బేబీ), ఉత్తమ బాలనటుడు/నటి అవార్డును సుకృతి వేణి (సుకుమార్ కుమార్తె - గాంధీ తాత చెట్టు- - తెలుగు), కబీర్ కందరే (జిప్సీ మరాఠీ), త్రిష, శ్రీనివాస్, భార్గవ్ (నాల్ 2- మరాఠీ) అందుకోవడం విశేషం. భగవంత్ కేసరి' అవార్డు దక్కించుకుంది. ఆ చిత్రంలో హీరోగా నటించిన నందమూరి బాలకృష్ణ ఈ పురస్కారంపై స్పందించారు. భగవంత్ కేసరి' 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికవడం ఎంతో గర్వకారణం. ఈ గౌరవం మా చిత్ర బృందానికే చెందుతుంది. నిర్మాతలు సాహు గారపాటి, హరీశ్ పెద్ది, ఈ కథను అద్భుతంగా ఆవిష్కరించిన దర్శకుడు అనిల్ రావిపూడి, నటులు, సాంకేతిక నిపుణులు.. ఇలా అందరి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైంది. జాతీయ అవార్డుల జ్యూరీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఇతర విజేతలకు అభినందనలు. వారి ప్రతిభ భారతీయ సినీ రంగాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది. ఈ గుర్తింపు మాకు మరింత స్ఫూర్తినిస్తూ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల హృదయాలను తాకే శక్తిమంతమైన కథలను అందించాలన్న మా తపనను రెట్టింపు చేస్తోందని పేర్కొన్నారు. మా సినిమా 'హను-మాన్' రెండు కేటగిరీల్లో (యానిమేషన్- వీఎఫ్ఎక్స్, యాక్షన్ కొరియోగ్రఫీ) అవార్డులు దక్కించుకోవడం ఆనందంగా ఉంది. వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ వెంకట్‌కుమార్, స్టంట్ మాస్టర్స్ నందు, పృథ్వీలకు శుభాకాంక్షలు అంటూ దర్శకుడు ప్రశాంత్ వర్మ తెలిపారు. ముఖ్యమైన విభాగాల్లో (బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ మేల్ సింగ్) 'బేబీ' సినిమా అవార్డులు దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇది నా కెరీర్‌కు కీలకం. ఎందుకంటే స్క్రీన్‌ప్లేకు పురస్కారం దక్కడం మామూలు విషయం కాదు. నిర్మాత ఎస్కేఎన్ నన్ను నమ్మకపోతే ఈ సినిమా సాధ్యమై ఉండేది కాదని దర్శకుడు సాయి రాజేశ్ అన్నారు.

## బాలకృష్ణకు బాబు, పవన్‌ల అభినందనలు

అమరావతి,ఆగస్ట్1(అక్షరగళం): బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన 'భగవంత్ కేసరి' చిత్రానికి జాతీయ ఉత్తమ చిత్రం(తెలుగు) అవార్డు రావడంపై ఏపీ సీఎం చంద్రబాబు ఆనందం వ్యక్తం చేశారు. 'ఎక్స్' వేదికగా చిత్రబృందానికి శుభాకాంక్షలు చెప్పారు. 'ప్రేక్షకాదరణ పొందిన భగవంత్ కేసరి సినిమాకి జాతీయ అవార్డు రావడం సంతోషకరమైన విషయం. హీరో బాలకృష్ణ, చిత్రబృందానికి శుభాకాంక్షలు'అని పేర్కొన్నారు. జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో తెలుగు సినిమా రంగానికి పలు పురస్కారాలు దక్కడం సంతోషంగా ఉందని ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 'సోదరుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' ఉత్తమ తెలుగు చిత్రం పురస్కారానికి ఎంపిక కావడం ఆనందదాయకం' అని పేర్కొన్నారు. ఇతర విజేతలకూ అభినందనలు తెలిపారు. మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా భగవంత్ కేసరి చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. జాతీయ చలనచిత్ర అవార్డుల్లో బాలా మామయ్య హీరోగా నటించిన భగవంత్ కేసరి జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపిక కావడం చాలా సంతోషం. మామయ్య నటన, సందేశాత్మక చిత్రంగా ప్రేక్షకుల మన్ననలు అందుకున్న ఈ సినిమాకి జాతీయ అవార్డు వచ్చిన సందర్భంగా మామయ్య, డైరెక్టర్ అనిల్ రావిపూడి, చిత్ర బృందానికి అభినందనలు అని పోస్టు పెట్టారు.

## తెలంగాణలో రేషన్ కార్డుల పండుగ

### ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మల ఇళ్లు

### వీటిపై బిఆర్ఎస్ నేతలో చర్చకు సిద్ధం

### మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్1(అక్షరగళం): తెలంగాణలో ఇప్పుడు రేషన్ కార్డుల పండుగ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఉచిత బస్సులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని సంతోషం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనూ 3,500 ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొత్తగా 5500 రేషన్ కార్డులు ఇస్తున్నామని నొక్కిచెప్పారు. ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు చర్చకు సిద్ధమా అని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. రేషన్ కార్డుల్లో అర్హులు ఉంటే లబ్ధిదారులందరికీ అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. రేషన్ కార్డుల్లో 2,30,000 మంది నూతన పేర్లు చేర్చామని చెప్పుకొచ్చారు. రేషన్ కార్డులు రాని పేదలు దరఖాస్తు చేసుకుంటే పార్టీలకు అతీతంగా అందజేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రోడ్లు, విద్యుత్, ఇతర సమస్యలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. 56941 రేషన్ కార్డులు ఉంటే 2లక్షల మందికి సన్నబియ్యం అందజేస్తున్నామని ప్రకటించారు. అభివృద్ధి పనుల్లో తమ ప్రభుత్వం రాజకీయం చేయదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రేషన్ కార్డుల పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన, కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, దేదీప్య, రాజ్‌కుమార్ పటేల్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 11 ఏళ్ల తర్వాత తొలిసారిగా ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులను అందజేసిందని ప్రకటించారు గత కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించలేదని.. తమ ప్రభుత్వంలో రేషన్ కార్డుల కోసం ప్రజల ఎదురుచూపులకు తెరపడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## సచివాలయ సందర్శకులకు ఈ-పాస్



హైదరాబాద్,ఆగస్ట్1(అక్షరగళం):రాష్ట్ర సచివాలయంలోకి సందర్శకుల ఎంట్రికి ఈ -పాస్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ విధానం విజిటర్ ఈ పాస్ మేనేజ్ మెంట్ సిస్టమ్ నుంచి అమలులోకి వచ్చింది. ఇకపై సచివాలయంలోకి నిత్యం ఎంతమంది సందర్శకులు ప్రవేశిస్తున్నారు, ఏయే ప్రభుత్వ శాఖల వద్దకు ఎంత మంది సందర్శకులు వెళ్తున్నారనే వివరాలు స్పష్టం అయ్యే అవకాశం ఉంది. కొత్త సచివాలయం నిర్మాణం పూర్తి అయ్యాక గత ప్రభుత్వం సచివాలయంలోకి సందర్శకులను, మీడియా ప్రతినిధులను అనుమతించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకారం రోజు నుంచి సచివాలయంలో మీడియాను, సందర్శకులను అనుమతిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో సచివాలయంలోకి సందర్శకుల తాకిడితో పాటు- వాహనాల రాకపోకల సంఖ్య గణనీయంగా పెరిగి పోయింది. వాహనాలను భద్రతా తనిఖీలు నిర్వహించడం కూడా గగనంగా మారింది. అందరూ విఐపిలకు సంబంధించిన వారు కావడం వల్ల వారి వాహనాలను నిలిపితేనే కసురుకునే పరిస్థితులను భద్రతాసిబ్బంది ఎదుర్కొంటు-న్నారు. సచివాలయంలో మంత్రులఅ వద్దకు వచ్చే పెద్దలు కొందరు వాహన భద్రత ప్రమాణాలు పాటించకపోవడం గమనార్హం. ఎవ్వరిని నొప్పించకుండా భద్రతా సిబ్బంది తమ విధులను నిర్వహిస్తున్నప్పటికీ అప్పుడప్పుడు మంత్రుల పేషీల నుంచి వారికి మందలింపులు ఎదుర్కొనక తప్పడంలేదు. సచివాలయంలో పార్కింగ్ స్థలానికి మించి వాహనాల సంఖ్య ఎక్కువగా ఉండడం వల్ల సచివాలయం భద్రతాసిబ్బందికి కూడా ఇబ్బందికరంగా మారింది.

## జాతీయ అవార్డు గర్వకారణం: కాసర్ల

హైదరాబాద్,ఆగస్ట్1(అక్షరగళం):తన పాటకు జాతీయఅవార్డు రావడంపై రచయిత కాసర్ల శ్యామ్ ఆనందం వ్యక్తం చేశారు. ఎందరో ప్రముఖుల తర్వాత 'ఊరు పల్లెటూరు' పాట రాసిన తనకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం అదృష్టంగా భావిస్తున్నానని కాసర్ల శ్యామ్ అన్నారు. ఆయన ఉత్తమ గేయ రచయితగా జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. తెలంగాణ పల్లె వాతావరణం, అనుబంధాల నేపథ్యంలో వేణు యెల్దండి దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'బలగం' (ఇశశెగశప ః÷ఎ।). భీమ్స్ సిసిరోలియో స్వరాలు సమకూర్చగా, 'ఊరు పల్లెటూరు' అంటూ అందరి హృదయాలను హత్తుకునేలా సాహిత్యం అందించిన కాసర్ల శ్యామ్‌కు అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

## కవిత దీక్షకు పోలీసుల అనుమతి నిరాకరణ



హైదరాబాద్,ఆగస్ట్1(అక్షరగళం) కవిత 72 గంటల దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనలో భాగంగా 72 గంటల నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు- ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించిన విషయం తెలిసిందే. ఆమె దీక్షకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో కవిత హైకోర్టును ఆశ్రయించనున్నట్లు- సమాచారం. ప్రభుత్వం అడ్డుకున్నా.. ఎన్ని ఆటంకాలు సృష్టించినా 72 గంటల నిరాహార దీక్ష చేస్తానని కవిత స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదన్నారు.

## లంచం అడిగితే సమాచారం ఇవ్వండి

### గత నెలలోనే 22 కేసులు నమోదు

### ఎసిబి అధికారుల వెల్లడి

హైదరాబాద్ ఆగస్ట్1(అక్షరగళం): ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది లంచం డిమాండ్ చేస్తే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం హైదరాబాద్‌లో సూచించారు. అవినీతిని నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు- వివరించారు. అందులో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు, స్టిక్కర్ల ద్వారా అవినీతికి వ్యతిరేకంగా ఫిర్యాదులు చేసేలా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. అయితే రాష్ట్రంలో అవినీతి అధికారులపై మెరుపు దాడులు చేసినట్లు- చెప్పారు. ఆ క్రమంలో 2025 జులై మాసంలో మొత్తం 22 అవినీతి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఆ జాబితాలో ట్రాప్ చేయడం, లెక్కకు మించిన ఆదాయం కలిగి ఉండడం, క్రిమినల్ మిస్ కండక్ట్ తదితర కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ట్రాప్ కేసుల్లో రూ.5.75 లక్షలు, లెక్కకు మించిన ఆదాయం కేసులో రూ.11.5కోట్ల విలువైన ఆస్తులు వెలుగులోకి వచ్చాయన్నారు. అలాగే ఆర్టీఏ, చెక్ పోస్టులు, సబ్ రిజిస్ట్రార్ తదితర కార్యాలయాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు- తెలిపారు. ఆ సమయంలో లెక్కల్లోకి రాని రూ.1.49 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అయితే ఈ ఏడాది జనవరి నుంచి జులై మాసం వరకు 148 కేసులు నమోదు చేసినట్లు- తెలిపింది. ఈ కేసులో ప్రమేయం ఉన్న మొత్తం 145 ప్రభుత్వ ఉద్యోగులు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని అరెస్ట్ చేశామన్నారు. అలాగే మొత్తం రూ.30.32 లక్షలు ట్రాప్ కేసుల్లో స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. లెక్కకు మించిన ఆదాయం కేసుల్లో ఆస్తుల విలువ రూ.39కోట్లకు పైగా ఉందన్నారు. మరోవైపు నీటి పారుదల శాఖలో పలువురు ఇంజనీర్లు.. ఇంజనీర్ ఇన్ చీఫ్ మరళీధర్ రావు, నూనె శ్రీధర్‌తోపాటు- మరో ఇంజనీర్ హరిరామ్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ ముగ్గురు అధికారుల వద్దే దాదాపు రూ.1000 కోట్లకు పైగా అవినీతి నగదు ఉన్నట్లు- ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు నిర్ధారించారు.

## కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

### పాదయాత్రలో బిఆర్ఎస్‌పైఘాటు విమర్శలు



వికారాబాద్‌ఆగస్ట్1(అక్షరగళం):బీఆర్ఎస్ అధినాయకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే ముమ్మాటికీ తప్పని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు- రాజకీయాలు చేసి ఆంధ్రా పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు. తాకట్టు- పెట్టిన వాటాను వెనక్కు తేవడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్.ఇవా(శుక్రవారం) వికారాబాద్ జిల్లా పరిగిలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా పరిగిలో జనహిత పాదయాత్ర ముగింపు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో 2014 నుంచి మొన్నటి వరకు గత బీఆర్ఎస్ పాలకులు చేసిన తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. అప్పటి ఆంధ్రా పాలకులకు కేసీఆర్, హరీష్‌రావు తలొగ్గి కాంప్రమైజ్ అయ్యారని ఫైర్ అయ్యారు మహేష్ కుమార్ గౌడ్.బనకచర్ల ప్రాజెక్టు సంపూర్ణంగా పూర్తయితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మహేష్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డుకట్ట వేశామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు బయటకు వస్తాయని పసిగట్టి తమ ప్రభుత్వంపై ముందే ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. బనకచర్ల విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం తప్పు చేసింది... దాన్ని సరిదిద్దే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ పరిగి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో ముఖ్య ఉద్దేశం ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడం, వారి సమస్యలు తెలుసుకోవడం అని ఆయన స్పష్టంగా తెలిపారు.

# నల్ల యాలకులతో గుండె సమస్యలకు చెక్







నల్ల యాలకుల గురించి చాలా తక్కువమందికే తెలిసి ఉంటుంది. నల్ల యాలకులలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. దీన్ని మన రోజూవారీ ఆహారంలో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని అంటున్నారు.అత్యంత ఖరీదైన సుగంధ ద్రవ్యాలలో యూలకులు ఒకటి. దీన్ని సుగంధాల రాణి అని కూడా పిలుస్తుంటారు. దీన్ని స్వీట్స్ రుచి, సువాసన పెంచడానికి, మసాలా వంటకాల్లో ఎక్కువగా వాడుతుంటారు. అయితే, నల్ల యాలకుల గురించి చాలా తక్కువమందికి తెలుసుంటుంది. వీటిని కూడా.. మసాలా వంటకాల్లో వాడుతుంటారు. ఆకుపచ్చ యాలకులతో పోలిస్తే.. నల్లయాలుకలు కొంచెం పెద్దగా, ముడతలుగా, నల్ల రంగుల్లో ఉంటాయ్. నల్ల యాలకులు.. సిట్రస్, యూకలిప్టస్ ఫ్లేవర్‌లో ఉంటాయి, వీటికి బలమైన సువాసన ఉంటుంది. తూర్పు నేపాల్, భారతదేశం, భూటాన్‌లో వీటిని ఎక్కువగా పండిస్తారు. ప్రపంచంలోని పంటలో సగానికి పైగా భారతదేశం ఉత్పత్తి అవుతుంది. నల్లయాలకులు మన ఆహారంలో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

**లివర్‌కు మేలు చేస్తుంది..** నల్ల యాలకులు.. లివర్ ఆరోగ్యంపై సానుకూలు ప్రభావం చూపతాయని కొన్ని అధ్యయనాలు పేర్కొన్నాయి. ఇవి శరీరం నుంచి వ్యర్థాలు, విష పదార్థాలు తొలగించి శరీరాన్ని డీటాక్స్ చేస్తాయని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. నల్ల యాలకులు లివర్ పనితీరును మెరుగుపరుస్తాయి.



**గుండె ఆరోగ్యానికి మంచిది..** నల్ల యాలకులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇది గుండె లయను నిర్వహించడానికి సహాయపడుతుంది, హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. ఇవి డైట్‌లో చేర్చుకుంటే.. రక్తం గడ్డకట్టడం, వేడి అలసట, స్ట్రోక్ ముప్పును తగ్గిస్తుంది. ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఎంజైములు ఒత్తిడిని తగ్గిస్తాయి. గుండె ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి.

**జీర్ణక్రియకు మేలు చేస్తుంది..** ఆకలి మందగించినప్పుడు ఈ యాలకుల్ని తీసుకోవడం వల్ల గ్యాస్ ఇబ్బందులు దరిచేరవు. నల్ల యాలకలు జీర్ణక్రియకు మేలు చేస్తాయి. ఇవి కడుపు పూతలతో పోరాడటానికి సహాయపడతాయి. ఇవి గ్యాస్, ఉబ్బరం సమస్యలను నివారిస్తాయి. నోటి ఆరోగ్యానికి మంచిది.. వీటిల్లో ఉండే యాంటీబ్యాక్టీరియల్ గుణాలు నోటి బ్యాక్టీరియాను దూరం చేస్తాయి. చిగుళ్లు, దంతాల ఇన్‌ఫెక్షన్ల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఇది చిగుళ్ల ఇన్ఫెక్షన్లు నివారిస్తాయి. నల్ల యాలకులు నమిలితే.. నోటి దుర్వాసన దూరం అవుతుంది.

**క్యాన్సర్ రిస్క్ తగ్గిస్తుంది..** నల్ల యాలకుల్లో ఫైటోకెమికల్స్ ఉన్నాయని కొన్ని అధ్యయనాలు స్పష్టం చేశాయి. నల్ల యాలకుల్లో ఉండే.. డైండోలిల్‌మెథేన్, ఇండోల్-3-కార్బినోల్ అండాశయ, రొమ్ము క్యాన్సర్ ముప్పును తగ్గిస్తాయి. జర్నల్ ఆఫ్ మెడిసినల్ ఫుడ్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం.. యాలకులు చర్మ కణతుల పరిమాణాన్ని తగ్గించినట్లు గుర్తించారు. నల్ల యాలకుల గింజలు.. శ్వాసకోశ సమస్యల చికిత్సలో సహాయపడతాయి. ఆస్తమా, దగ్గు, బ్రోన్కైటిస్ వంటి శ్వాసకోస సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. నల్ల ఏలకులు దగ్గు, జలుబు, గొంతు నొప్పికి చికిత్స చేస్తాయి.

# ఈ మాస్క్‌తో పెదాలు ఎర్రగా మారతాయి..











పెదాలు దొండపండులా ఎర్రగా ఉండాలని చాలా మంది కోరుకుంటారు. కానీ, అలా కాకుండా కొన్ని కారణాల వల్ల పెదాలు నల్లగా మారతాయి. అలా కాకుండా ఏం చేయాలో తెలుసుకోండి. ఎదుటివారిని చూడగానే ఆకర్షించేవాటిలో నవ్వు ముందుంటుంది. చక్కని దంతాలు, చూడచక్కని పెదాలు చిరునవ్వుని అందంగా చేస్తుంది. అలాంటప్పుడు పెదాలు ఎర్రగా ఉంటే చిరునవ్వు మరింత అందంగా ఉంటుంది. కానీ, చాలా మందికి పెదాలు నల్లగా ఉంటాయి. అలా కాకుండా పెదాలు ఎర్రగా కనిపించాలంటే ఓ మాస్క్ బాగా పనిచేస్తుంది. ఆ మాస్క్‌ని ఎలా తయారు చేయాలి.. ఏయే పదార్థాలు కావాలో ఇప్పుడు చూద్దాం.

మాస్క్ తయారీ విధానం.. ముందుగా ఓ గిన్నె తీసుకుని అందులో కొబ్బరి నూనె, పసుపు, కొద్దిగా పంచదార పొడిలా చేసి వేయాలి. ఇప్పుడు అందులో నిమ్మరసం కలపి పేస్టులా చేయాలి. దీనిని పెదాలకి అప్లై చేసి కాసేపు మసాజ్ చేసి 10 నిమిషాల తర్వాత క్లీన్ చేయాలి. తర్వాత టూత్‌బ్రష్‌తో పెదాలను సున్నితంగా మసాజ్ చేస్తే నలుపు తగ్గి పెదాలు మృదువుగా అందంగా మారతాయి.

**నిమ్మరసం..** నిమ్మరసం అనేది చర్మానికి మేలు చేస్తుంది. నల్లమచ్చల్ని తగ్గించి చర్మాన్ని కాంతి వంతంగా మారుస్తుంది. ఇది పెదాలపై ఉన్న నలుపుని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్స్‌తో పాటు బ్లీచింగ్ ప్రభావాలు ఉంటాయి. దీంతో ఇది పెదాల నలుపుని దూరం చేస్తుంది.

పసుపు.. టాన్‌ని దూరం చేసేందుకు పసుపు బాగా పనిచేస్తుంది. దీనిని బ్యూటీ ట్రీట్‌మెంట్‌లో వాడొచ్చు. దీనిని వాడడం వల్ల చర్మంపై ఉన్న నలుపు తగ్గి చర్మం చక్కగా మెరుస్తుంది.

కొబ్బరినూనె.. లిప్‌మాస్క్ తయారు చేయడానికి కొబ్బరినూనె, పసుపు, చక్కెర, నిమ్మరసం అవసరం. కొబ్బరినూనె అనేది బ్యూటీ కేర్‌లో కీ రోల్ పోషిస్తుంది. ఇది టాన్‌ని దూరం చేసి చర్మాన్ని మృదువుగా చేస్తుంది. పెదాలపై కొబ్బరినూనె రాయడం వల్ల పెదాలు మృదువుగా మారతాయి.

పంచదార.. పంచదార కూడా స్క్రబ్ చేయడానికి బాగా ఉపయోగపడుతుంది. దీని వల్ల చర్మంపై ఉన్న మృతకణాలు పోయి మెరుపు వస్తుంది. మరీ ఎక్కువ పంచదార వేసి రుద్దొద్దు.

# టూత్‌బ్రష్‌లని బాత్‌రూమ్‌లో పెడుతున్నారా..

మనం ఉదయం లేవగానే బ్రష్ చేస్తాం. నోటి శుభ్రతని కాపాడే ఈ బ్రష్‌ని బాత్‌రూమ్‌లో పెడుతుంటారు. ఇలా పెట్టడం మంచిదేనా తెలుసుకోండి. మనం రెగ్యులర్‌గా వాడే వాటిలో టూత్ బ్రష్ ఒకటి. రోజుకి కనీసం రెండుసార్లు బ్రష్ చేయడం చాలా మంచిది. ఇది దంత ఆరోగ్యాన్ని కాపాడుతుంది. కాబట్టి, దీని కోసం వాడే టూత్ బ్రష్‌ని జాగ్రత్తగా ఉంచుకోవాలి. అయితే, చాలా మంది టూత్‌బ్రష్‌ని బాత్‌రూమ్‌లో పెడతారు. ఇది మంచిది కాదని చెబుతున్నారు నిపుణులు. టూత్‌బ్రష్‌ని టాయిలెట్‌లో ఉంచితే చాలా సమస్యలొస్తాయి. జెమ్స్.. బాత్‌రూమ్‌లో టూత్‌బ్రష్ ఉంచడంవల్ల అందులోకి కంటికి కనిపించని సూక్ష్మక్రిములు వస్తాయి. దీని కారణంగా బ్రష్‌లోకి చేరతాయి.





ఇలాంటి బ్రష్ వాడితే అవి మన బాడీలోకి చేరి ఆరోగ్య సమస్యలకి కారణమవుతుంది.

టాయ్‌లెట్.. బ్రష్‌ని టాయిలెట్ దగ్గర్లో ఉంటే అది విసర్జన అవశేషాలకి దగ్గర్లో ఉంటుంది. ఫ్లష్ చేసినప్పుడు వచ్చే నీటి బిందువులు వాటితో పాటు కొన్ని క్రిములు వాటిపై చేరతాయి. అవి కంటికి కనిపించవు.. బాడీలోకి చేరతాయి. బాత్‌రూమ్ వాతావరణం తేమగా ఉంటుంది. దీని వల్ల రోగకారక క్రిములు ఎక్కువగా బ్రష్ వరకూ చేరతాయి. ఇవన్నీ కూడా అంటు వ్యాధులకి కారణం అయ్యే అవకాశం ఉంది. అయితే, ఇన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి, ఈ బ్రష్‌ని టాయిలెట్ పెట్టడం మానేయండి. లేదు, కచ్చితంగా బాత్‌రూమ్‌లోనే పెట్టాలనుకుంటే అప్పుడు బ్రష్ కేసులు ఉంటాయి. బ్రష్ చేశాక అవి ఆరాక ఆ కేసుల్లో బ్రష్ పెట్టడం మంచిది.



# లైఫ్‌లో ప్రాబ్లమ్స్ రాకుండా ఉండాలంటే ఇలా చేయండి..

జీవితం అనేది ఓ భ్రమ. ఈ రోజు, రేపు మాత్రమే కాదు. జీవితాన్ని ఎన్నో రకాలు చూస్తారు. కొదరు లైఫ్‌లో కొంతమంది వస్తారని ఎదురు చూస్తే మరికొంతమంది ఒంటరిగానే అన్నింటినీ ఎదుర్కొంటారు. జీవితంలో ముందుకెళ్ళేందుకు కొందరు ఇతరులపై ఆధారపడతారు. ఇలా ఒక్కొక్కరూ ఒక్కోలా చూస్తారు. అయితే, జీవితంలో అందరికీ ఉపయోగపడే కొన్ని జీవిత సత్యాలు ఉన్నాయి. అవేంటో తెలుసుకోండి.

ఎక్స్‌పెక్టేషన్స్ వద్దు.. చాలా మందికి లైఫ్‌లో ఎక్స్‌పెక్టేషన్స్ ఉంటాయి. ఇందులో ఎక్కువగా ఆశిస్తారు. దీనివల్ల నిరాశ పెరుగుతుంది. జీవితంలో తక్కువ అంచనాలు ఉండాలి.

ఫెయిల్యూర్స్‌ని యాక్సెప్ట్ చేయండి. దీని వల్ల హ్యాపీ లైఫ్ మీ సొంతమవుతుంది. గొడవలు తగ్గుతాయి. పాజిటీవ్ నెస్ పెరిగి జీవితం హ్యాపీగా ఉంటుంది.

స్మార్ట్ వర్క్.. చాలా మంది కష్టపడి పనిచేస్తే విజయం వస్తుందంటారు. కానీ, కష్టపడడం మాత్రమే కాదు. తెలివిగా ఆలోచిస్తే మంచి ఫలితాలు వస్తాయి. దీని వల్ల మీకు రెస్ట్ కూడా దొరకమే కాకుండా పనిభారాన్ని తగ్గిస్తుంది. కాబట్టి, అలానే ఆలోచించండి.

అందరూ మీలానే ఉండాలనుకోవడం.. చాలా మంది వారు చేసేదే కరెక్ట్ అనుకుంటారు. అందరూ అలానే ఉండాలని అనుకుంటారు. కానీ, మన ఆలోచనా విధానం మరెవరికీ ఉండదు. మన ఆలోచనలని వేరొకరిపై రుద్దడం మంచిది కాదు. ఇవన్నీ రిలేషన్‌షిప్‌లో గొడవలకి కారణమవుతాయి. దీని వల్ల మనశ్శాంతిని దూరం చేస్తుంది. కాబట్టి, మీ ఆలోచనలు వేరేవారిపై రుద్దకూడదు.

ఇతరులపై ఆధారపడడం.. మన ఆనందం మన చేతుల్లోనే ఉంటుంది. అయినప్పటికీ, చాలా మంది తమ ఆనందం కోసం ఇతరులపై ఆధారపడతారు. అదే విధంగా, మనకు బాధగా అనిపించినప్పుడు ఇతరులని మాటలంటారు. నిజానికీ మనం హ్యాపీగా ఉండాలంటే అది మనమే సృష్టించుకోవాలి. మరొకరు శాశ్వతంగా ఎప్పుడూ హ్యాపీగా ఉంచరు.

ఏది శాశ్వతం కాదు.. మన లైఫ్‌లో ఏది శాశ్వతం కాదు. మనం శాశ్వతంగా ఉంటామని అనుకునే వ్యక్తుల నుంచి మన చుట్టూ ఉన్నవన్నీ అశాశ్వతం. ఎప్పుడైనా ఏదైనా జరుగొచ్చు. అయినప్పటికీ, మనలో చాలా మంది మనం ఇష్టపడే వస్తువులు, వ్యక్తులకి చాలా ఇంపార్టెన్స్ ఇస్తారు. కానీ, లైఫ్‌లో ఏది శాశ్వతం కాదు. అందువల్ల, ఎక్స్‌పెక్టేషన్స్ వద్దు.

# పట్టులాంటి జుట్టు సొంతం







చలికాలం.. డ్రై హెయిర్ కారణంగా చాలామంది బాధపడుతూ ఉంటారు. ఈ సీజన్‌లో కొన్ని హెయిర్ ప్యాక్స్ వేసుకుంటే.. పట్టులాంటి జుట్టు మీ సొంతం అవుతుంది.

శీతాకాలం కేశ సంరక్షణపై మరింత శ్రద్ధ తీసుకోవలసి ఉంటుంది. ఈ సీజన్ చలి, చల్లటి గాలుల కారణంగా జుట్టు తేమ కోల్పోయి పొడిబారుతుంది. చుండ్రు సమస్య కూడా ఎక్కువగా ఉంటుంది. జుట్టు బలంగా, ఆరోగ్యంగానే కాదు, మృదువుగా పట్టులా ఉండాలంటే.. వారానికొకసారి హెయిర్ మాస్క్ వేయాలని నిపుణులు చెబుతున్నారు. ఇంట్లోనే సులభంగా దొరికే వస్తువులతో హెయిర్ మాస్క్ ఎలా వేసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.





బాదం నూనె, అరటిపండు.. బాగా పండిన అరటిపండు, ఆరేడుచుక్కల బాదం నూనె బ్లెండర్‌లో వేసి మెత్తటి పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ పేస్ట్‌ను జుట్టుకు మాస్క్‌లా అప్లై చేయండి. షవర్ కవర్ వేసుకొని అరగంట ఆరనివ్వాలి. ప్యాక్ ఆరిన తర్వాత.. గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఈ మాస్క్ మాడుపైన కణాలకు రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. చుండ్రు, దురదవంటి సమస్యలను దూరం చేస్తుంది. శిరోజాల చివర్ల ఏర్పడే పగుళ్లు తగ్గి, మృదువుగా మారతాయి. కండిషనర్‌లా పనిచేసి, మెరిసేలా చేస్తుంది.

పాలు, తేనెతో.. నాలుగైదు చెంచాల పాలల్లో చెంచా తేనె కలిపి తలకు, జుట్టుకు అప్లై చేసి పావుగంట ఆరనివ్వండి. ఆ తర్వాత.. గఢత తక్కువ ఉన్న షాంపూతో తలస్నానం చేయండి. పొడారిన జుట్టును ఈ మాస్క్ మృదువుగా మారుస్తుంది. పాలలోని ప్రొటీన్ జుట్టు కుదుళ్లను బలంగా మారుస్తుంది. అంతేకాదు, వీటిలోని కాల్షియం హెయిర్ గ్రోత్‌ను ప్రోత్సహిస్తుంది. పాలలోని విటమిన్ ఏ, పొటాషియం జుట్టును కాంతివంతంగా ఉంచుతాయి.

పెరుగుతో ఇలా.. పెరుగు అరకప్పు, స్పూన్ తేనె, బాదం నూనె ఒక చెంచా బౌల్‌లో తీసుకుని మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు రాసి ఇరవై నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత తక్కువ గాఢత ఉన్న షాంపూతో తలస్నానం చేయాలి. ఈ ప్యాక్ వారానికి ఒకసారి అప్లై చేస్తే.. పట్టులాంటి మీ సొంతం అవుతుంది.

గ్రీన్ టీతో.. ఒక బౌల్‌లో గుడ్డు పచ్చసొన తీసుకోవాలి.. ఇందులో రెండు రెండు చెంచాల గ్రీన్‌టీ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు పట్టించి 20 నిమిషాల తర్వాత షాంపుతో స్నానం చేస్తే చాలు. ఇది కుదుళ్లు, శిరోజాలకు పోషకాలను అందించి, చుండ్రు సమస్యను తగ్గిస్తుంది. జుట్టు రాలడం తగ్గింది, మృదువుగా మారుస్తుంది.

మందార పూలతో.. కప్పుకి సరిపడా మందార పూల రేకుల్ని తీసుకొని రాత్రంతా నీళ్లలో నానబెట్టాలి. ఉదయాన్నే ఆ మిశ్రమాన్ని మెత్తగా చేసి దానికి ఆలివ్‌నూనెను మిక్స్ చేయండి. ఈ మిశ్రమాన్ని తలకు మాస్క్‌గా వేయండి. దీన్ని గంటసేపు ఆరనిచ్చి.. గోరువెచ్చని నీళ్లతో తలస్నానం చేయండి. ఇలా చేస్తే.. పట్టులాంటి జుట్టు మీ సొంతం అవుతుంది.

# బిర్యానీ ఆకులతో టీ..



బిర్యానీ, పలావ్, మసాలా కూరలు ఇలాంటి వాటిల్లో ప్రత్యేక పదార్థాలు వాడతాం. అందులో బిర్యానీ ఆకుని కూడా వాడతారు. దీని వల్ల వంటలకి రుచి, వాసన వస్తుంది. ప్రతి మసాలా పదార్థానికి ఒక్కో ప్రత్యేక గుణాలు ఉన్నట్లుగానే ఇందులో కూడా చాలా ప్రత్యేక గుణాలు కూడా ఉన్నాయి. బిర్యానీ ఆకులతో ప్రయోజనాలు.. అనేక అధ్యయనాల కారణంగా బిర్యానీ ఆకుల్లో ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఈ ఆకులో యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ క్యాన్సర్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయని చెబుతారు. అనేక పోషకాలను అందిస్తుంది. ఈ ఆకుతో ఇన్ఫెక్షన్, వాపు, రక్తంలో చక్కెర శాతాన్ని తగ్గిస్తుంది. బిర్యానీ ఆకుల్లో వంటల్లో ఎక్కువగా వాడతారు. దీనిని టీ చేసుకుని తాగొచ్చు. దీని కోసం బిర్యానీ ఆకులను నీటిలో కాసేపు ఉడికించాలి. నీరు మరిగాక వడగట్టి గోరువెచ్చగా తాగొచ్చు.

**షుగర్‌కి చాలా మంచిది..** షుగర్ ఉన్నవారికి బిర్యానీ ఆకులు చాలా మంచిది. ఇది రక్తంలో చక్కెర శాతాన్ని తగ్గిస్తాయి. పరిశోధనల ప్రకారం, ఈ ఆకుల్లో పాలిఫెనాల్స్ ఉన్నాయి. ఇవి రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేయడానికి సాయపడతాయి. బ్యాక్టీరియా అనేది ఊపిరితిత్తులని ఇబ్బందికి గురి చేస్తుంది. ఇది శ్వాస కష్టాలను పెంచుతుంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, శ్వాసలో గురక, ఛాతి నొప్పి వంటి సమస్యలు ఉంటే బిర్యానీ ఆకుల కషాయాన్ని తాగొచ్చు. ఇది చాలా రిలీఫ్‌ని చేస్తుంది.. క్యాన్సర్ అనేది ఏదైనా రోగనిరోధక శక్తిని దెబ్బతీసే ప్రమాదకరమైన సమస్య. దీనిని అత్యంత సాధారణ రకాలు రొమ్ము క్యాన్సర్, కొలొరెక్టల్ క్యాన్సర్. ఈ మసాలా క్యాన్సర్ కణాల పెరుగుదలని తగ్గిస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. బిర్యానీ ఆకుల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. సమాచారం ప్రకారం, ఈ మసాలా పదార్థంలో ఫైబర్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ బి6, విటమిన్ ఎ మొదలైనవి ఉంటాయి. ఇవి చాలా ప్రోటీన్లని కలిగి ఉంటాయి. ఇది శరీరంలో ప్రోటీన్ లోపాన్ని తగ్గిస్తుంది. బిర్యానీ ఆకులని వాడడం వల్ల చుండ్రు, జుట్టు రాలడాన్ని తగ్గించొచ్చు. దీని కోసం బిర్యానీ ఆకులని మరిగించిన నీటిని జుట్టు కుదుళ్ళని క్లీన్ చేయండి. దీని వల్ల స్కాల్ప్ ఆరోగ్యంగా మారి ఇన్ఫెక్షన్ దూరమవుతుంది.

అక్షరగళం



# కూలీ ప్రమోషన్లకు ఫిదా..



సాధారణ ప్రమోషన్లకు భిన్నంగా 'కూలీ' సినిమా టీం తీసుకున్న వినూత్న వ్యూహం ఇప్పుడు సంచలనంగా మారింది. అమెజాన్ డెలివరీ బాక్స్‌లపై రజనీకాంత్ లుక్‌తో కూడిన పోస్టర్లను ముద్రించడం ద్వారా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఈ క్రియేటివ్ ఐడియాపై నెటిజన్ల ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఐడియాతో సినిమాపై క్రేజ్ రెట్టింపు అయింది. 'కూలీ' ఆగస్టు 14న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ యూనిక్ ప్రమోషన్ మూవీ హైప్‌ను మరింత పెంచింది. సూపర్‌స్టార్ రజినీకాంత్ , లోకేష్ కనగరాజ్ కాంబినేషన్లో తెరకెక్కిన ' కూలీ ' చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. సన్ పిక్చర్స్ సంస్థ సుమారు రూ.350 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తోన్న ఈ చిత్రంలో అక్కినేని నాగార్జున, శ్రుతిహాసన్, సత్యరాజ్, అమీర్‌ఖాన్, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్ వంటి స్టార్లు నటిస్తున్నారు. లోకేష్ కనగరాజ్ సినిమాలంటే హై ఓల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌కి ప్రసిద్ధి. 'కూలీ'లో అంతకుమించి ఉంటాయని యూనిట్ చెబుతోంది. ఆగస్టు 14న ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్స్, గ్లింప్స్, టీజర్ అంచనాలను మరింత పెంచేశాయి. ఇటీవల వదిలిన 'మోనికా' సాంగ్ ఇంటర్నెట్‌ని ఊపేస్తోంది. ఇక శనివారం (ఆగస్టు 2) నాడు ట్రైలర్ రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించడంతో సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆగస్టు 14న 'కూలీ' చిత్రానికి పోటీగా 'వార్ 2' కూడా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలోనే రెండు పెద్ద చిత్రాలు ప్రమోషన్లలో పోటీపడుతున్నాయి. అయితే 'కూలీ' టీమ్ చేసిన ఓ ప్రయోగం ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. సరికొత్త వ్యూహంతో బరిలోకి దిగిన 'కూలీ' టీమ్ అమెజాన్ డెలివరీ బాక్సులపై మూవీ పోస్టర్లను ముద్రించి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అమెజాన్ డెలివరీ బాక్సులపై 'కూలీ' పోస్టర్లను చూసిన నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. ఇలాంటి యూనిక్ ఐడియా అసలు మీకు ఎలా వచ్చింది, వాట్ యాన్ ఐడియా సర్‌జీ.. అంటూ పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. అమెజాన్ బాక్సులను వీడియోలు తీసి వాటిని సోషల్‌మీడియాలో పోస్టు చేస్తున్నారు. అసలు ఇలాంటి ఐడియా వచ్చినందుకు మెచ్చుకోకుండా ఉండలేకపోతున్నామంటున్నారు.

# లక్కీఛాన్స్ కొట్టేసిన బ్యూటీ

డైరెక్టర్ బాబీకి మెగాస్టార్ చిరంజీవి ఛాన్స్ ఇవ్వబోతున్నారన్న వార్తలు ఇప్పుడు నిజమవుతున్నాయి. చిరంజీవి 158వ చిత్రానికి బాబీ దర్శకత్వం వహించనున్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తారని అనుకున్నప్పటికీ, తాజాగా వచ్చిన సమాచారం ప్రకారం కేవీఎన్ ప్రొడక్షన్స్ వారు నిర్మించనున్నట్లు తెలుస్తోంది. హీరోయిన్‌గా సంయుక్త మీనన్ ఎంపికైందని వార్తలు వస్తున్నాయి. త్వరలో చిత్ర బృందం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించనుంది. చిరంజీవి స్పీడ్ చూసి ఆయన అభిమానులు అవాక్కవుతున్నారు. మెగాస్టార్ చిరంజీవి వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం వశిష్ట డైరెక్షన్లో 'విశ్వంభర', అనిల్ రావిపూడి డైరెక్షన్లో ఆయన నటిస్తున్నారు. 'విశ్వంభర' షూటింగ్ పూర్తికాగా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఇటీవలే డైరెక్టర్ ఈ కథని రివీల్ చేయడంతో ప్రేక్షకుల్లో అంచనాలు పెరిగాయి. సోషియో ఫాంటసీ మూవీ కావడంతో గ్రాఫిక్స్‌కి ప్రాధాన్యత ఉంది. అందుకే వీఎఫ్ఎక్స్ పనుల కోసమే ఏకంగా రూ.75 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వార్తలొచ్చాయి. ఈ మూవీ సెప్టెంబర్‌లో గానీ, డిసెంబర్‌లో గానీ రిలీజయ్యే అవకాశాలున్నాయి. ఇక అనిల్ రావిపూడి డైరెక్షన్లో మరో మూవీ చేస్తున్నారు చిరంజీవి. ఇందులో నయనతార హీరోయిన్. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోన్న ఈ చిత్రం ఇటీవలే కేరళలో ఓ షెడ్యూల్ పూర్తిచేసుకుంది. చిరంజీవి 157వ చిత్రంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్ పరిశీలిస్తున్నట్లు టాక్. ఈ రెండు సినిమాల తర్వాత బాబీతో చిరంజీవి సినిమా చేయనున్నట్లు కొద్దిరోజులుగా వార్తలొస్తున్నాయి. తాజాగా ఈ ప్రాజెక్ట్ ఓకే అయినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై వై.రవిశంకర్, నవీన్ ఎర్నేని నిర్మించనున్నట్లు వార్తలు రాగా.. తాజాగా ప్రాజెక్టు చేతులు మారినట్లు సమాచారం. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మించనున్నారట. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుంది. ఈ మూవీలో మలయాళ బ్యూటీ సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటించనున్నట్లు తెలుస్తోంది. 'భీమ్లా నాయక్'తో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన సంయుక్త...ఆ తర్వాత డెవిల్, విరూపాక్ష, బింబిసార, సార్ వంటి చిత్రాలతో హిట్లు అందుకుంది. ప్రస్తుతం బాలకృష్ణ సరసన 'అఖండ 2'లో నటిస్తోంది. ఈ మధ్యకాలంలో బాలయ్యతో కలిసి ఓ జ్యుయెల్లరీ ప్రకటనలోనూ కనిపించింది. చిరంజీవి సినిమాలో ఛాన్స్ వచ్చిందంటే సంయుక్త మీనన్ పంట పడినట్లే.

# ఆస్పత్రిలో చేరిన సీనియర్ నటి..



ప్రముఖ నటి రాధికా శరత్‌కుమార్ ఆస్పత్రిలో చేరారన్న వార్త సినీ ప్రియులను కలవరానికి గురిచేస్తోంది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోన్న ఆమె రెండు రోజుల క్రితం చెన్నైలోని ఓ ఆస్పత్రిలో చేరినట్లు వార్తలొస్తున్నాయి. దీంతో రాధికకు ఏమయ్యిందా అని ఆమె అభిమానులు ఆరా తీస్తున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. తీవ్ర జ్వరంతో బాధపడుతోన్న రాధిక ఆస్పత్రికి వెళ్లి పరీక్ష చేయించుకోగా డెంగ్యూ అని తేలింది. దీంతో వెంటనే ఆస్పత్రిలో చేరాలన్న డాక్టర్ల సలహా మేరకు ఆమె అడ్మిట్ అయ్యారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నా.. పూర్తిగా నయం అయ్యేవరకు ఆస్పత్రిలోనే ఉండాలని డాక్టర్లు సూచించారు. ఆమె పూర్తిగా కోలుకున్న తర్వాతే డిశ్చార్జ్ చేస్తామని ఆస్పత్రి వర్గాలు వెల్లడించినట్లు తెలుస్తోంది. రాధిక ఆస్పత్రిలో చేరారన్న వార్త బయటకు రావడంతో ఆమె అభిమానులు ఆందోళనకు గురయ్యారు. ఆమె త్వరగా కోలుకోవాలంటూ సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతున్నారు. అయితే రాధిక అనారోగ్యం గురించి, ఆస్పత్రిలో చేరడం గురించి ఆమె కుటుంబసభ్యులు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈ విషయం తెలియగానే కొందరు సెలబ్రెటీలు ఫోన్ చేసి కుటుంబసభ్యులను పరామర్శిం చారట. అలనాటి ప్రముఖ తమిళ నటుడు ఎంఆర్ రాధా కుమార్తెనే రాధిక. 1963 ఆగస్టు 21న చెన్నైలో ఆమె జన్మించారు. తమిళంతో పాటు తెలుగు లోనూ అనేక చిత్రాల్లో నటించి అగ్ర హీరోయిన్‌గా ఎదిగారు. ఎన్టీఆర్, ఏఎన్నార్, శోభన్‌బాబు, కృష్ణ, చిరంజీవి వంటి అగ్రహీరోల చిత్రాల్లో నటించి మెప్పించారు.

# దుమ్మురేపిన కలెక్షన్స్..



విజయ్ దేవరకొండ నటించిన 'కింగ్డమ్' సినిమా జూలై 31న గ్రాండ్‌గా విడుదలై పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. భారీ హైప్‌తో విడుదలైన ఈ చిత్రం తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 30 కోట్లు గ్రాస్ కలెక్షన్స్ రాబట్టింది. ఇందులో తెలుగు రాష్ట్రాల్లో ?18 కోట్ల గ్రాస్, అమెరికాలో 1.1 మిలియన్ (అంటే సుమారుగా ?8 కోట్లు) వసూలయ్యాయి. దీంతో కలెక్షన్ల పరంగా విజయవంతంగా దూసుకెళ్తున్న కింగ్‌డమ్ సినిమా ?110 కోట్ల బ్రేక్ ఈవెన్ టార్గెట్‌ను అందుకునే దిశగా భారీ ఓపెనింగ్స్‌తో సాగుతోంది.

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే జంటగా గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్లో తెరకెక్కిన మూవీ 'కింగ్‌డమ్' జులై 31 ప్రపంచవ్యాప్తంగా విడుదలైన సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్నిసితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుథ్ సంగీతం అందించాడు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. చాన్నాళ్ల తర్వాత విజయ్ దేవరకొండకి హిట్ వచ్చిందంటూ ఆయన ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విజయ్ ప్రేయసి రష్మిక మందానా కూడా 'మనం కొట్టినం' అంటూ పోస్ట్ చేయడం.. దానికి విజయ్ రిప్లయ్ ఇవ్వడం వైరల్ అయింది. విజయ్ దేవరకొండ ఇటీవల కాలంలో వరుస పరాజయాలతో ఢీలా పడినా 'కింగ్‌డమ్'పై మంచి బజ్ క్రియేట్ అయింది. దానికి తగినట్లు గానే అడ్వాన్స్ బుకింగ్స్‌కూడా గట్టిగానే జరిగాయి. ఇక యూఎస్‌లో ప్రీమియర్ షోలు వేయగా అక్కడా భారీగా టిక్కెట్లు తెగాయి. దీంతో 'కింగ్‌డమ్' మూవీ తొలిరోజు ఎంత కలెక్ట్ చేస్తుంది అన్నది ఆసక్తికరంగా మారింది. సాక్నిల్క్ వెబ్‌సైట్ అంచనాల ప్రకారం... 'కింగ్‌డమ్' మూవీ తొలిరోజు రూ.15.5 కోట్ల నెట్ కలెక్షన్లు రాబట్టింది. సుమారు రూ.30 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసింది. తెలుగు రాష్ట్రాల్లోనే మొదటిరోజు రూ.18 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు టాక్. ఇక యూఎస్‌లో మొదటి రోజు మిలియన్ మార్క్ దాటేసి 1.1 మిలియన్ డాలర్స్ గ్రాస్ సాధించి నట్లు తెలుస్తోంది.

# ఆమె వల్ల ప్రమాదమే

జులాయి, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, యశోద, హిట్.. చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి కల్పిక గణేష్ ఇటీవల తరచూ వార్తల్లోకి ఎక్కుతున్న సంగతి తెలిసిందే. గతంలో ప్రిజమ్ పబ్‌లో ఆమె ప్రవర్తించిన తీరు కేసుల వరకు వెళ్లింది. పబ్ సిబ్బందిపై దుర్భాషలు ఆడుతూ ఆమె చేసిన రాద్ధాంతం సోషల్‌మీడియాలో వైరల్ అయింది. పోలీసులు ఎదుటే ఆమె రెచ్చిపోతూ నానా హంగామా చేసింది. ఆ వ్యవహారంలో పబ్ సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు కల్పికపై కేసు నమోదు చేశారు. అయితే తాజాగా హైదరాబాద్ నగర శివారులోని ఓ రిసార్ట్‌లోనూ ఆమె అలాగే ప్రవర్తించింది. రిసార్ట్ మేనేజర్‌తో పాటు సిబ్బందిపైనా బూతులు తిడుతూ రచ్చ రచ్చ చేసింది. అసలు ఆమె ఎందుకు అలా ప్రవర్తిస్తుందో తెలియక అక్కడున్న వారంతా నోరెళ్లబెడుతూ చూస్తూ ఉండిపోయారు. అయితే రిసార్ట్ సిబ్బంది తనను డ్రగ్ అడిక్ట్ అంటూ తిట్టారని, సిగరెట్ కావాలని అడిగితే పట్టించుకోలేదని ఆమె చెప్పుకొచ్చింది. తాను ప్రశాంతత కోసం అక్కడికి వెళ్తే మనశ్శాంతి లేకుండా చేరారని మండిపడుతూ అక్కడి వీడియోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. అయితే ఆమె ప్రవర్తన చూసిన నెటిజన్లు.. నీకు పిచ్చి పట్టినట్లు ఉంది మంచి డాక్టర్‌కి చూపించుకో అంటూ కామెంట్ల వర్షం కురిపించారు. ఇటీవల కల్పిక గణేష్ ప్రవర్తన చూసినవారంతా ఆమె మానసిక ఆరోగ్యంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తాజాగా దానికి ఊతమిస్తూ ఆమె తండ్రి సంఘవార్ గణేష్ తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేయడం కలకలం రేపుతోంది. తన కుమార్తెకి మెంటల్ డిజార్డర్ ఉందని, ఆమె వల్ల కుటుంబసభ్యులకు, ప్రజలకు ప్రమాదముందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికే ఆమె రెండు సార్లు ఆత్మహత్యకు యత్నించిందని, రిహాబిలిటేషన్ సెంటర్‌లో చేర్పిస్తే అక్కడ ఉండకుండా తిరిగొచ్చేసిందని తెలిపారు.

# వణికిపోయా



పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ ఇటీవలే 'హరిహర వీరమల్లు' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. తొలిరోజే రూ.70 కోట్ల కలెక్షన్లు సాధించి పాజిటివ్ టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం వీకెండ్ ముగిసేసరికి చతికిలపడింది. పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ ఈ చిత్రం అద్భుతంగా ఉందని అంటే.. యాంటీ ఫ్యాన్స్ మాత్రం డిజాస్టర్ అంటూ తెగ ప్రచారం చేశారు. ఈ చిత్రంలో కీలక పాత్రలో నటించిన నటించిన వెంకట్ తన రోల్ గురించి తాజాగా చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. 'సీతారామ కళ్యాణం చూద్దాం రండి' చిత్రంతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఆయన.. అన్నయ్య, ఆనందం, శివరామరాజు చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తర్వాత సరైన కథలు ఎంపిక చేసుకోలేకపోవడంతో ఫ్లాపులు ఎదుర్కొని ఇండస్ట్రీకి దూరమయ్యారు. చాలాకాలం తర్వాత ఇటీవల వచ్చిన 'ఇచ్చట వాహనములు నడుపరాదు' చిత్రంలో కీలక పాత్ర ద్వారా రీఎంట్రీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ 'ఓజీ'లో కీలక పాత్రలో నటిస్తున్న వెంకట్.. అందులో ఓ సన్నివేశంలో నటించడానికి ఎంతో భయపడ్డారట. "ఓజీ' మూవీలో ఓ సీన్‌లో నేను పవన్ కళ్యాణ్ కాలర్ పట్టుకోవాలి. డైరెక్టర్ సుజీత్ ఈ విషయం చెప్పగానే నేను షాకయ్యా. ఆయన్ని తాకడమే పెద్ద విషయం అలాంటిది మీరు ఏకంగా కాలర్ పట్టుకోమంటున్నారు. ఆయన ఫ్యాన్స్ ఊరుకుంటారా అని డైరెక్టర్‌తో అన్నాను. అందుకు సుజీత్ స్పందిస్తూ.. ఏం చేస్తారో నాకు తెలీదు మీరే ఆయన్ని ఒప్పించి కాలర్ పట్టుకోవాలన్నారు. నేను భయం భయంగా పవన్ కళ్యాణ్ దగ్గరికి వెళ్లి ఓ సీన్‌లో మీ కాలర్ పట్టుకోవాలి. మీకు ఓకేనా అని అడిగారు. దాంట్లో ఏముంది డైరెక్టర్ ఎలా చెబితే అలా చెయ్ అని నన్ను ప్రోత్సహించారు' అని చెప్పుకొచ్చారు వెంకట్. పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' చిత్రంపై భారీ అంచనాలున్నాయి. పీరియాడికల్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా వస్తోన్న ఈ చిత్రం సెప్టెంబర్ 25న విడుదల కాబోతుంది. ఇందులో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నారు. ఈ మూవీకి సంబంధించి ఆగస్టు 2న ఫస్ట్ సాంగ్‌ను రిలీజ్ చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు. 'కోపంలో పుట్టి, పోరాటానికే సిద్ధమయ్యాడు. అతను చివరి పేజీ రాయడానికి తిరిగి వచ్చాడు. ఫైరింగ్ మూమెంట్' అంటూ మొదటి పాట అప్‌డేట్ రావడంతో పవన్ ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు.

# దక్కిన భాగ్యం..



సినీ ఇండస్ట్రీలో సక్సెస్ ఒక్కటే మాట్లాడుతుంది. అందుకే ఏ హీరో హీరోయిన్ అయినా సక్సెస్ ఫుల్ గా లాంచ్ అవ్వాలనే కోరుకుంటారు. హీరోలకు డెబ్యూ మూవీ ఫ్లాప్ అయినా పర్వాలేదు కానీ, హీరోయిన్లకు మొదటి సినిమా పరాజయం పాలైందంటే కెరీర్ ముందుకు సాగడం కష్టం అవుతుంది. ఒక్క సినిమాకే ఐరన్ లెగ్ అనే ముద్ర వేసి, అవకాశాలకు దూరం చేస్తుంటారు. అయితే అందాల భామ భాగ్యశ్రీ బోర్సే విషయంలో మాత్రం పూర్తి విరుద్ధంగా జరిగింది. ఫస్ట్ మూవీ డిజాస్టర్ గా మారినప్పటికీ అమ్మడు వరుస ఆఫర్స్ అందుకుంది.'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్ లో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది భాగ్యశ్రీ బోర్సే. అయితే ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర దారుణంగా ఫెయిల్ అయింది. అయినప్పటికీ ఆమె అందానికి, హావభావాలకి తెలుగు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. గ్లామర్ కు లక్ కూడా తోడవ్వడంతో వెంటనే మరికొన్ని సినిమాలు చేసే అవకాశాలు దక్కించుకుంది. ప్రతిసారి అదృష్టం కలిసిరాదు కాబట్టి, రెండో చిత్రంతో కచ్చితంగా సక్సెస్ అందుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాంటి టైంలో కింగ్డమ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది భాగ్యశ్రీ.

విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా కింగ్డమ్. సూర్యదేవర నాగవంశీ నిర్మించిన ఈ పాన్ ఇండియా చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటించింది. గురువారం ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ గ్యాంగ్ స్టర్ యాక్షన్ డ్రామాకి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. తొలి రోజు మంచి వసూళ్లను రాబట్టినట్లుగా ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. శుక్రవారం కూడా ఆక్యుపెన్సీ బాగుంది. ట్రెండ్ చూస్తుంటే బాక్సాఫీస్ దగ్గర వీకెండ్ లో మంచి నంబర్స్ నమోదవుతాయని అంచనాలు వేస్తున్నారు. దీంతో విజయ్‌తో పాటుగా భాగ్యశ్రీ ఖాతాలో హిట్టు పడినట్లయింది. కాకపోతే కింగ్డమ్ సినిమాలో భాగ్యశ్రీ పాత్రకు పెద్దగా స్క్రీన్ స్పేస్ లభించలేదు. హీరోయిన్ కు తక్కువ క్యారెక్టర్ ఆర్టిస్టు ఎక్కువ అనే విధంగా ఆమె రోల్ ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని నిర్మాత నాగవంశీ దగ్గర ప్రస్తావిస్తే, 'కింగ్డమ్' పార్ట్-2లో ఆమెకు ఎక్కువ స్క్రీన్ స్పేస్ ఉంటుందని తెలిపారు. ఎలా అయితేనేం మిస్టర్ బచ్చన్ గాయాలను మరిచిపోడానికి, తనపై నెగెటివ్ సెంటిమెంట్ రాకుండా ఉండటానికి భాగ్యశ్రీకి విజయ్ దేవరకొండ సినిమా హెల్ప్ చేసిందనే అనుకోవాలి. భాగ్యశ్రీ బోర్సే ప్రస్తుతం రామ్ పోతినేని సరసన 'ఆంధ్ర కింగ్ తాలూకా'.. దుల్కర్ సల్మాన్‌తో 'కాంత' సినిమాలలో హీరోయిన్‌గా నటిస్తోంది.

PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS. H.NO.18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M) MEDCHA-500047, MEDCHAL MALKAJGIRI DISTRICT, TELANGANA PUBLISHED FROM H.NO 02-66/254, MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL - 500055, DISTRICT MALKAJGIRI, TELANAGANA, EDTIOR : G. DAYAKAR REDDY, RNI : TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040-45046154